


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 328, పేజీలు - 08

సోమవారం, మే 18, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






## ఉచితం సముచితమేనా.?

**- పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఉచిత పథకాలు**

**- తాత్కాలిక విరామం అవసరమా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అనేక రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై నేడు చర్చ జరుగుతుంది. మోదీ పొదుపు చర్యల్లో భాగంగా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను తగ్గించుకోవడం, భద్రత సిబ్బందిని కుదించడం, విదేశీ ప్రయాణలు మానుకోవడం, బంగారం కొనుగోలు పై ఆంక్షలు విధించడం పరిష్కారం కాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఉచిత పథకాలను ఎత్తివేయాలని అనేక మంది సూచిస్తున్నారు. నిరుపేదలకు అవసరమైన పథకాలను ఉంచి ఎన్నికల్లో గెలవడం కోసం ఇచ్చిన ఫ్రీ లను మాత్రం కొంత కాలం పక్కన పెడితే చాలా వరకూ అనేక రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతాయన్న సూచనలు చేస్తున్నారు.

### ఉచిత బస్సు పథకం..

మహిళలకు ఉచిత బస్సు పథకం కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో అమలవుతుంది. తాజాగా తమిళనాడు, కేరళలోనూ అక్కడ ఎన్నికైన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధమయ్యాయి. అయితే దీనివల్ల ఆర్థిక భారం పడుతుందని చెబుతున్నారు. అలాగే సంక్షేమ పథకాలు ఇవ్వడంలో తప్పు లేదని, శృతి మించి ఇచ్చితేనే ఆర్థిక భారం పడి రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎన్ని పొదుపు చర్యలు పాటిస్తే మాత్రం ఈ రకమైన ఆర్థిక వెసులు బాటు లభిస్తుందంటున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డుదారులకే సంక్షేమ పథకాలను ఇస్తామని చెబుతున్నప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అనర్హులకు కూడా అందుతుండటంతో కోట్లాది రూపాయల భారం ఖజానాపై పడుతుందని అంటున్నారు.

### ఉచిత పథకాల అమలుపై..

కుటుంబానికి గ్యాస్ సిలిండర్ ఉచిత పథకం కూడా మంచిది కాదని కొందరు సూచిస్తున్నారు. రానున్న కాలంలో ఈ పథకాలను ఎత్తివేయక తప్పదని, పరిస్థితి చేయి దాటక ముందే చర్యలు తీసుకుంటే ఆర్థిక ఉపశమనం కలుగుతుందని కొందరు సూచిస్తున్నారు. అలాగే రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు వంటిది కూడా సరికాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విద్య, వైద్యం వరకూ సంక్షేమ పథకాలను అమలు చేయవచ్చని, కానీ ఇతర ఓటు బ్యాంకు కోసం పెట్టిన పథకాలను తొలగించడమే మంచిదన్న సూచనలు ఆర్థిక నిపుణులు చేస్తున్నారు. ప్రజలపై పెట్రోలు,

2లో..

## దీదీకి సువెందు మరో షాక్

**- బెంగాల్‌లో అధికారిక లోగో మార్పు**

**- బిస్వా బంగ్లా స్థానంలో అశోక చక్రం**



కోల్కతా (ప్రశ్న న్యూస్) బెంగాల్‌లో తొలిసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ పలు సంచలన నిర్ణయాలకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే బెంగాల్‌లో ఏళ్లుగా మూతపడ్డ అసన్‌సోల్ దుర్గా మాత ఆలయం తలుపులను శాశ్వతంగా తెరిచారు. ఈ క్రమంలోనే గత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను కూడా మార్చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దీదీ ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన బిస్వా బంగ్లా లోగో ను తొలగిస్తూ బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికార వేదికలు, ప్రజా మౌలిక సదుపాయాలు, అధికారిక పత్రాల నుంచి బిస్వా బంగ్లా లోగో లేకుండా చూడాలని ఆదేశించింది. ఈ బిస్వా బంగ్లా లోగో స్థానంలో భారతదేశ జాతీయ చిహ్నమైన అశోకుని సింహ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. తొలిసారి

2లో..

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

**- తెలంగాణ బాగుపడాలంటే మళ్లీ గులాబీ జెండా ఎగరాల్సిందే**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పోక్సో కేసులో అరెస్ట్ అయిన బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బహుశా భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఒక కేంద్ర మంత్రి కొడుకు మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చింది అని చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రిని మీరు బర్తరఫ్ చేయకపోతే ఇక్కడ విచారణ సజావుగా సాగే పరిస్థితి లేదు అని చెప్పుకొచ్చారు. నిష్పాక్షిక విచారణ కోసం బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం అది తెలంగాణకే కాదు, భారతదేశానికి కూడా అవమానకరం అని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో జరిగిన 'మన బూత్ - మన బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'బేటీ బచావో.. బేటీ పఢావో' అని ప్రధానమంత్రి మోడీ అంటున్నాడు. ఇలా కేవలం

2లో..

## మళ్లీ దెబ్బ

**- నియోజకవర్గాలు పెరిగితే వైసీపీకి నష్టమేనా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)**ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల సంఖ్య పెరిగితే వైసీపీకి రాజకీయంగా నష్టం జరిగే అవకాశాలున్నాయని ఆ పార్టీ భావిస్తుంది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతమున్న 175 శాసనసభ నియోజకవర్గాలను 225 నియోజకవర్గాలకు పెంచాల్సి ఉంది. నియోజకవర్గాల సంఖ్య

2లో..

## అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్

**- ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ వేదికగా పరిశోధనలు - సైబర్ రక్షణ పరిష్కారాలకు కేంద్రంగా అమరావతి**

**- మేకిన్ ఇండియా సాంకేతికతలకు ఈ ప్రాజెక్టుతో ఊతం**



అమరావతి (ప్రశ్న న్యూస్) దేశంలో తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సీ డాట్-అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఎస్ఆర్ఎమ్ అమరావతిలో టెస్ట్ బెడ్ ఏర్పాటుకు పని చేస్తున్న వారికి సీఎం అభినందనలు తెలియజేశారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి కేంద్ర బిందువు కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రపంచ టెలి కమ్యూనికేషన్-ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా సురక్షితమైన సమాచార మార్పిడి, విశ్వసనీయమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ రెసిలియన్స్ అనేవి దేశాల భవిష్యత్తుకు ఎంత కీలకమో అనే అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

### ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీలో ఈ టెస్ట్ బెడ్ ఏర్పాటు

'టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్, క్వాంటం, ఐటీ రంగాల్లో అమరావతి కేంద్రంగా అభివృద్ధి జరుగుతోంది. ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభోత్సవం తర్వాత ఆయా రంగాల్లో కీలక అడుగులు పడుతున్నాయి'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.'కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సీ-డాట్, అమరావతి

2లో..

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**- ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం**

**- రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ**

**- జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు నేతృత్వంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల గుర్తింపునకు సంబంధించిన అంశాలపై చర్చించారు. తొలుత తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం నుండి అధికారికంగా కమిటీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమావేశంలో ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల జ్యోతి కింద ఉన్న ఆఫీస్ లో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.అమరవీరుల గుర్తింపు కోసం త్వరలో ఆల్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి వారి దగ్గర ప్రతిపాదనలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ,1969 ఉద్యమకారులు , ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ, సబ్బండ వర్గాల జేఏసీ , కుల సంఘాల జేఏసీలు, న్యాయవాదులు జేఏసీ, వివిధ జిల్లాలో ఏర్పడిన ఉద్యమ సంఘాలు వారి నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది.ఉద్యమకారుల కమిటీ జిల్లా పర్యటనలు చేసి విస్తృతంగా ప్రజల అభిప్రాయ సేకరణ

2లో..

## యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

**- యూనిట్-3లో ఎగసిపడిన మంటలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో

2లో..

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

**- పరీక్షలు పూర్తయిన ఆరో రోజే ఫలితాలు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని

2లో..

## వారం రోజులు నిప్పుల కుంపటే

**- అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండీ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో వచ్చే వచ్చే వారం రోజుల పాటు ఎండలు దారెత్తించనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. తీవ్ర వడగాల్పులు

2లో..

## విచారణ అంతా పోలీసుల చేతిలోనే ఉంది

**- బండి భగీరథ్ కేసుపై కిషన్ రెడ్డి స్పందన**

**- ధాన్యం కొనుగోళ్ల అంశంపై రేవంత్ సర్కార్‌పై విమర్శలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ శనివారం పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజులుగా ఈ వ్యవహారంలో జరుగుతున్న హైడ్రామాలకు తెరపడింది. బండి భగీరథ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరిపి చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ క్రమంలోనే బండి భగీరథ్ అరెస్ట్, పోక్సో కేసు విచారణకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. బండి భగీరథ్ పోలీసుల ముందు లొంగిపోయారని వెల్లడించారు. ఇక ఈ పోక్సో కేసులో విచారణ ఏదైనా ఉంటే అది పూర్తిగా తెలంగాణ రాష్ట్ర పోలీసుల పరిధిలో ఉంటుందని తేల్చి చెప్పారు.హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా దర్యాప్తు చేసుకునే హక్కును కలిగి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పోలీసులు బండి భగీరథ్ కేసులో ఏ రకమైన విచారణ అయినా చేసుకోవచ్చని వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి అమిత్ షా ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను ఆ రాష్ట్ర పోలీసులు గతంలో అడ్డుకున్న విషయాన్ని ప్రస్తావించిన కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి అంతటి స్వతంత్ర వ్యవస్థ ఉంటుందని స్పష్టం చేశారు. బండి భగీరథ్ విషయంలో పోలీసులు ఎలాంటి విచారణ అయిన చేయొచ్చని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు.

మరోవైపు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రేవంత్ రెడ్డి సర్కార్‌పై కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి పైసాను కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని చెప్పిన కిషన్‌రెడ్డి మరి అలాంటప్పుడు రైతుల నుంచి

2లో..

# ఉచితం సముచితమేనా.?

గ్యాస్ ధరల భారం మోపితే అది మరింత ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తాయని, నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు పెరిగి ప్రజల ఆర్థిక స్థితి మరింత దిగజారిపోవడమే కాకుండా కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక భారం మరింత పెరుగుతుందని అంచనాలు వినపడు తున్నాయి. అయితే రాజకీయ పార్టీలు ఉచిత పథకాల విషయంలో ఆలోచించవని, దేశ శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# దీదీకి సువెందు మరో షాక్

ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత 2013 సెప్టెంబర్ 16వ తేదీన బిస్వా బంగ్లా బ్రాండ్ లోగోను అమల్లోకి తీసుకువచ్చారు. బెంగాల్ సాంస్కృతిక గుర్తింపు, పర్యాటకం, సాంప్రదాయ కళలు, చేతివృత్తులకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ బిస్వా బంగ్లా లోగోను అప్పట్లో తయారు చేశారు. అదే సమయంలో బెంగాలీ అక్షరం 'బి' చుట్టూ రూపొందించబడిన ఈ లోగో.. మమతా బెనర్జీ పాలనలో రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, అధికారిక ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు, డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో అధికారిక లోగోగా మారిపోయింది. అదే సమయంలో గత 13 ఏళ్లుగా బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ బిస్వా బంగ్లా గుర్తింపుగా మారింది. ఈ క్రమంలోనే పశ్చిమ బెంగాల్ చరిత్రలో తొలిసారి బీజేపీ అధికారంలోకి రాగా ఇప్పుడు ఆ లోగో స్థానంలో మరో కొత్త లోగోను ముఖ్యమంత్రి సువేందు అధికారి తీసుకువచ్చారు. బిస్వా బంగ్లా లోగోకు బదులు ఆ స్థానంలో భారత జాతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ఉంచాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే సాల్ట్ లేక్ స్టేడియంలో బిస్వా బంగ్లా లోగోను తొలగించి దాని స్థానంలో అశోక స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ లోగో మార్పు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా మార్చేశారు. పలు రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, సేవలకు లింక్‌లను అందించే 'ఎగియే బంగ్లా' పోర్టల్‌లో ఇప్పుడు బిస్వా బంగ్లా లోగో స్థానంలో అశోక స్తంభం కనిపిస్తోంది. ఇక బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోర్టల్ థీమ్‌లో కూడా మార్పు చేశారు. గతంలో తెలుపు, నీలం రంగుల స్థానంలో కాషాయ రంగును తీసుకువచ్చారు. ఈ లోగో మార్పును బీజేపీ సమర్థిస్తోంది. ఒక వ్యక్తి తయారు చేసిన లోగో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక గుర్తింపుగా ఉండకూడదని వాదిస్తోంది. అధికారిక గుర్తు కోసం అశోక చిహ్నమే అత్యున్నతమైన, అత్యంత సముచితమైన చిహ్నమని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్

క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీలో ఈ టెస్ట్ బెడ్ ఏర్పాటు చేస్తోంది'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### అమరావతికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది

'క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్–జనరేషన్ సైబర్ రక్షణ పరిష్కారాల పరిశోధన, పరీక్షలకు ఈ టెస్ట్ బెడ్ ఎంతగానో తోడ్పడుతుంది'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఈ తరహాలో టెస్ట్ బెడ్ ల ఏర్పాటుతో మేక్ ఇన్ ఇండియా సాంకేతికతలు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో అమరావతికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. ఫ్రంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్–టెక్ ఆవిష్కరణలకు అమరావతి ప్రముఖ కార్యస్థానంగా ఆవిర్భవిస్తుంది'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది సరికొత్త అవకాశాలను కల్పిస్తుంది'అని సీఎం అన్నారు. క్వాంటం–సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటులో భాగస్వాములయ్యే సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మళ్లీ దెబ్బ

పెరిగితే వైసీపీకి మేలు జరగదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. ఎందుకంటే టీడీపీ, జనసేన, బీజేపీ పోటీ చేస్తే కూటమి లబ్ది పొందుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. వైసీపీ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండటంతో నియోజకవర్గాల సంఖ్య పెంపుదల కలసి రాదని సర్వేలు కూడా స్పష్టం చేస్తున్నాయట.


### ఇటీవల ఢిల్లీ పర్యటనలో..

అందుకే నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిసింది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే కూటమి పార్టీల మధ్య విభేదాలు పెద్దగా ఉండవు. ఆశావహులందరికీ టిక్కెట్లు లభిస్తాయి. అదే నియోజకవర్గాల సంఖ్య పెరగకపోతే టిక్కెట్ల కోసం కూటమి పార్టీల మధ్య, నేతల మధ్య పోటీ పెరిగి అది తమకు లాభిస్తుందని వైసీపీ అంచనా వేస్తుంది. వాస్తవానికి ఎప్పుడో నియోజకవర్గాల పెంపు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ జరగలేదు. ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి.

### వైసీపీ అధినేత జగన్ మాత్రం..

వైసీపీ నియోజకవర్గాల సంఖ్య పెరగకుండా ఉంటే చాలునని భావిస్తుంది. అయితే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాలి. 2019లోనే నియోజకవర్గాల పెంపు జరగాల్సి ఉన్నా జరగకపోవడం, 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ కూడా నియోజకవర్గాల పెంపుపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో వైసీపీకి సంఖ్య పెంపు ఇష్టం లేదని అర్థమవుతుంది. టీడీపీ కేంద్రంలో కీలకంగా ఉండటంతో చంద్రబాబు ఆలోచనలే అమలయ్యే అవకాశాలున్నాయి. అయితే నియోజకవర్గాల పునర్విభజన 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పెంచాల్సి ఉంది. కానీ 2028 నాటికి గాని జనాభా లెక్కలు పూర్తయితే 2029 ఎన్నికల్లో కొత్త నియోజకవర్గాలతో ఎన్నికలకు వెళ్లవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. మరి జగన్ మాత్రం ఇందుకు అనాసక్తి చూపుతున్నారని తెలిసింది. మరి నియోజకవర్గాలు పెరిగితే జగన్ కు రాజకీయంగా మరోసారి ఇబ్బందులు తప్పవని, ఆ వ్యూహాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి



నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదు మోడీ'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

### కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావాలి

'హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కాలి అంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావడమే ఏకైక మార్గం. రెండున్నర సంవత్సరాల కాలంలో హైదరాబాద్ నగరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టింది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. 'టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జాప్యానికి నిరసనగా త్వరలో భారీ ధర్నా కార్యక్రమం చేపడతాం. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇప్పటినుంచి కృషి చేయాలి'అని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

### చిల్లర రాజకీయాలను మనమంతా ఏకమై తిప్పికొట్టాలి

'పదేళ్లపాటు తెలంగాణలో కులం పేరిట, మతం పేరిట మేము ఎన్నడూ చిల్లర రాజకీయాలు చేయలేదు. గంగా–జమునా తెహజీబ్ సంస్కృతిలా అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకున్నాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు నడిపించాం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. 'కానీ ఇవాళ మన మధ్య విద్వేషాలు రగిలిస్తూ కొందరు చేస్తున్న చిల్లర రాజకీయాలను మనమంతా ఏకమై తిప్పికొట్టాలి. భవిష్యత్తులో హైదరాబాద్, తెలంగాణ బాగుపడాలంటే మళ్లీ గులాబీ జెండా ఎగరాల్సిందే!' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

### డిజిటల్ పద్ధతిలో సభ్యత్వ నమోదు

మరోవైపు బీఆర్ఎస్ సభ్యత్వ నమోదుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టబోతున్నాం అని చెప్పుకొచ్చారు. ఒకవైపు సభ్యత్వ నమోదు కార్యక్రమం, మరోవైపు కమిటీల నిర్మాణం పూర్తయిన తర్వాత.. ప్రతి బూత్ లెవెల్ కమిటీకి ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

# నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

చేయాలని నిర్ణయించింది. ఉద్యమకారులను గుర్తించడానికి నాలుగు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన వారిని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యమంలో గాయపడిన వారికి రెండవ కేటగిరిగా తీసుకోవాలని తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు ,అరెస్టులు అయిన వారిని, కేసులు నమోదైనవారిని మూడో కేటగిరి గా తీసుకోవాలని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి క్షేత్రస్థాయిలో ఉద్యమం చేసిన వారిని నాలుగవ కేటగిరిగా తీసుకోవాలని కమిటీ ప్రతిపాదించింది. నాలుగవ కేటగిరి గుర్తించడానికి వారు ఉద్యమంలో చేసిన కృషికి సంబంధించిన పేపర్ కటింగ్స్ చూడాలని నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమంలో పౌరసమాజంలో ఉండి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన వారి నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. 1969,1972,1996 ఉద్యమకారులతో సమావేశమై ప్రతిపాదనలు తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చింది. తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని కాపాడేందుకు ఈ కమిటీ ఏర్పాటు జరిగిందని, రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరుగుతుందని కమిటీ పేర్కొంది. గత ప్రభుత్వంలో కొంత మందికి మాత్రమే సహాయం అందించారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని నిర్ణయించినట్టుగా కమిటీ తెలిపింది.

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అధికారులు ఈ ఫలితాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బటన్ నొక్కి ఫలితాలను, విద్యార్థుల సాధించిన ర్యాంకులను విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఎం. రిషి ఫస్ట్ ర్యాంకు, హైదరాబాద్ మూసాపేటకు చెందిన అన్షు రెండో ర్యాంకు , కడపకు చెందిన వంశీధర్ రెడ్డి మూడో ర్యాంకు సాధించినట్లు అధికారులు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ముకరం అహ్మద్ (హైదరాబాద్) ఫస్ట్ ర్యాంక్, తాదురి సాయి వెంకట్ (ఎల్బీనగర్) రెండో ర్యాంకు, సాహితి (రంగారెడ్డి) మూడో ర్యాంకు సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాలకు మే 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగంలో మట్టుత్తం 2,10,766 మంది విద్యార్థులు అప్లై చేసుకోగా.. 1,97,241 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 90,977 మంది దరఖాస్తు చేసుకోగా.. 84,954 మంది పరీక్షలు రాశారు. ఈ ఏడాది ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షల్లో విద్యాశాఖ ఒక అరుదైన రికార్డును సృష్టించింది. పరీక్షలు ముగిసిన కేవలం ఆరో రోజే తుది ఫలితాలను, ర్యాంకులను ప్రకటించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానాన్ని (సీబీటి) మరింత ఆధునికీకరిస్తూ ఈ ఏడాది విద్యార్థులు పరీక్ష రాసిన వెంటనే ప్రాథమిక కీ ఆధారంగా వారి మార్కులు కంప్యూటర్ స్క్రీన్‌పైనే కనిపించేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ డిజిటల్ సంస్కరణల కారణంగానే ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యంత పారదర్శకంగా, రికార్డు కాలంలో ఫలితాలు విడుదల చేసినట్లు ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె. విజయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఫలితాలు విడుదలైన నేపథ్యంలో విద్యార్థులు ఉన్నత విద్యామండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు సూచించారు.

ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. ఫలితాలు వెల్లడి కావడంతో తదుపరి విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యామండలి వచ్చే రెండు, మూడు రోజుల్లో అధికారికంగా ప్రకటించనుంది.

# వారం రోజులు నిప్పుల కుంపటే

వీచే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. సగటున 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాలులు వీచే అవకాశాలు ఉన్నాయని వివరించింది. మధ్యాహ్నం సమయంలో భీకరమైన ఎండలు ఉంటాయని అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని సూచించింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటికి వెళ్లొద్దని పేర్కొంటున్నారు. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రతాపం మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కుమురం భీం, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల వంటి జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఇక రాష్ట్రంలోని 16 జిల్లాలకు ఎండల తీవ్రత దృష్ట్యా ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల మధ్య నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. సోమవారం రోజున రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. రవీందర్ నాయక్ హెల్త్ అడ్వైజరీ జారీ చేశారు. దాహం వేయకపోయినా నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వంటివి తాగాలని సూచిస్తున్నారు. బయటికి వెళ్లినపుడు తప్పకుండా తాగునీటిని వెంట ఉంచుకోవాలని తెలిపారు. పుచ్చకాయ, కీరదోస లాంటి నీటిశాతం ఎక్కువగా ఉండే పండ్లు తినాలని పేర్కొంటున్నారు. తేలికగా ఉండే నూలు దుస్తులు ధరించడంతో పాటు బయటికి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. మద్యం, టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్‌తో పాటు ఎక్కువ ఉప్పు, కారం, మసాలాలు ఉండే ఆహారాలు తినొద్దని, తాగొద్దని పేర్కొన్నారు. వాంతులు, వికారం, చర్మం పొడిబారడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. ఎండల దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో బెడ్లు, ఐవీ ఫ్లూయిడ్స్, అత్యవసర మందులను రెడీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు స్పష్టం చేశారు.

## విచారణ అంతా
# పోలీసుల చేతిలోనే ఉంది

ధాన్యాన్ని ఎందుకు కొనడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయడం లేదని విమర్శించిన కిషన్ రెడ్డి సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని అన్నదాతలు ధర్నాలు చేస్తున్నారన్న కేంద్రమంత్రి రాష్ట్ర ప్రభుత్వం వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర మంత్రులు అన్ని జిల్లాల్లో పర్యటించి ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుకు చేరిన ఉపాధి కూలీల మృతుల సంఖ్య



అమరావతి : ఏపీలోని కాకినాడ లో జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో నలుగురు మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ అరుణ కుమారి అనే మహిళ కూలీ ఆదివారం మృతి చెందింది. దీంతో మృతుల సంఖ్య ఐదుకు చేరుకుంది. కొవ్వూరు బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతున్న ఉపాధి కూలీలను ఓ టిప్పర్ వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతులను వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి(35), చిట్టెమ్మ (45), చెల్లూరి అన్నవరం(45)గా గుర్తించారు. గాయపడిన వారిలో మరో మహిళ పాలిక నాగమణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# వితంతువులకు భరోసా.. జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
## గత ఐదేళ్లలో అటకెక్కిన ఎత్తిపోతల పథకాలు



నిమ్మాడ (ప్రశ్న న్యూస్ ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, జూన్ 12న అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో సంతబొమ్మాళి మండలం ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించిన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 'ఎన్టీఆర్ భరోసా' కింద వితంతువులకు నెలకు రూ. 4,000 అందిస్తున్నామని అన్నారు. త్వరలోనే అర్హత ఉన్నవారు నమోదు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరి విన్నపాన్ని సావధానంగా విన్న అనంతరం, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మరియు సేవలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ప్రజలకు భరోసా కల్పించారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడిపై వ్యవసాయ యాంత్రీకరణ పరికారాలు అందిస్తోందని, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 18 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని వినత పత్రం అందించారు. సాగునీటి సమస్యను పరిష్కరించాలని రైతులు వినత పత్రం ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లిఫ్ట్ ఇరిగేషన్లు ఐదేళ్లు పట్టించుకోలేదని విమర్శించారు. త్వరలో వాటన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యంపై రైతు ఆత్మహత్యాయత్నం



జనగామ : జిల్లాలోని లింగాల ఘనపురం మండలం ఏనెభావి గ్రామంలో ధాన్యం కొనుగోలులో ( +తీుఖఅఅ్రాతీశీఎబతీవఎవత్ ) జరుగుతున్న జాప్యం పై మనస్తాపానికి గురైన పొన్నం తిరుమలేష్ అనే రైతు ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి ( ూబఅఎఱఅంవ చోవఎజు్ ) పాల్పడ్డాడు. రైతుకు టోకెన్ సిస్టమ్ ద్వారా ధాన్యం కాంటా వేస్తామని చెప్పి నెలరోజులుగా నిర్వాహకులు కాలయాపన చేస్తుండడంతో మనస్తాపానికి గురయ్యాడు. తన టోకెన్ నెంబర్ 16 వచ్చినా అతనికి కాకుండా తరువాత వచ్చిన రైతుల ధాన్యం కాంటా వేయడంపై అధికారులను ప్రశ్నించిన తిరుమలేష్ టోకెన్ నెంబర్ 16 కాదు 76 అని మాటమార్చారు. నెల రోజులకు పైగా ధాన్యం కొనుగోలు కోసం ఎదురు చూసిన తిరుమలేష్ ఇంకా ఎన్ని నెలలు కళ్లంలోనే లోనే ఉంచుతారంటూ అసహనం వ్యక్తం చేస్తూ ఒంటిపై డీజిల్ పోసుకున్నాడు. దీంతో స్థానిక రైతులు అడ్డుకుని అధికారులకు సమాచారం అందించారు.

# ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై కలెక్టర్ ప్రతిమా సింగ్



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం మెదక్ జిల్లాలోని మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ సన్నాహక, శిక్షణ, ముద్రణా కార్యక్రమాలు, జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సందర్శన, జూలై 24వ తేదీన పోలింగ్ కేంద్రాల హేతు బద్దీకరణ, 31వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించడం జరుగుతుందన్నారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం ప్రక్రియ తరువాత అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ 9553866388 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం. లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే...

# చక్కటి ఆరోగ్యం, మెరిసే అందం మీ వెంటే..!



శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ప్రకృతిలో లభించే అనేక రకాల మొక్కలు, చెట్లు ఆయుర్వేద ఔషధాలుగా పనిచేస్తాయి. శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. పుదీనా: పుదీనా ఆకులు.. వీటి వాసన చూస్తేనే మూడ్ అంతా రిఫ్రెష్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. వంటల్లోనూ మంచి రుచి, వాసన అందించడానికి పుదీనాను వాడుతుంటారు. పుదీనా వంటల టేస్ట్ పెంచడానికే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొన్ని పుదీనా ఆకులు మన ఆహారంలో భాగంగా తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా టీ, సాస్, స్వీట్లు మొదలైన వాటికి రుచి, సువాసన కోసం దీన్ని కలుపుతారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఉబ్బరం తగ్గిస్తుంది.కరివేపాకు: పప్పు, సాంబారు వంటి అన్ని వంటకాల్లో కరివేపాకు వాడతారు. కరివేపాకు ఆకులలో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్, పీచు పోషకాలతోపాటు విటమిన్–సి, విటమిన్–బి, విటమిన్–ఇలు అధికం. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలు పొందుతారు. మధుమేహులకు ఇది సరైన ఆహారం. నాడీసంబంధిత వ్యాధుల్నీ, క్యాన్సర్లనీ అడ్డుకుంటుందట. ఇందులో ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.లెమన్ గ్రాస్: సువాసనతో కూడిన మొక్క లెమన్ గ్రాస్. దీన్ని టీ, సూప్, థాయ్ వంటకాల్లో వాడతారు. ఈ మొక్క ఔషధ గుణాలతో నిండి ఉంది. యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్. ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియా నుండి శరీరాన్ని రక్షిస్తుంది. లెమన్ గ్రాస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. రక్తంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గిస్తుంది. ఈ లెమన్ గ్రాస్‌లో అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి శరీరంలోని ఇమ్యూనిటీ వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వ్యాధులు, రోగాలతో పోరాడే శక్తిని ఇస్తాయి.గిలోయ్: రోగనిరోధక శక్తిని పెంచే గుణాలకు ప్రసిద్ధి చెందినది గిలోయ్. ఇది శరీర ఉష్టోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తిప్పతీగ లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని మెడిసిన్స్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. తిప్పతీగ ఆకులను రోజుకు రెండు తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని బాగా పెంచి ఎక్కువ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. డయాబెటిక్ సమస్యలు ఉన్నవారు తిప్పతీగ చూర్ణం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం తీసుకుంటే షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు.తులసి: హిందూ మతంలో తులసికి ప్రత్యేక ప్రముఖ్యత ఉంటుంది. వారిలో దాదాపు ప్రతి ఒక్కరి ఇంటి ముంగిట తులసి చెట్టు కనిపిస్తుంది. ఎందుకంటే తులసి చెట్టును లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు.

అందుకే ప్రతిరోజూ తులసి చెట్టుకు నీరు పోసి ఉదయం, సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అయితే, తులసి మొక్క కేవలం మతపరమైన ప్రాముఖ్యతలకు మాత్రమే కాదు..పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. తులసికి అనేక ఔషధ గుణాలున్నాయి. ఇది మీ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది, దగ్గును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## గుండెపోటు.. ప్రధాన కారణం

# ఆహారమేనా?



ప్రస్తుతం చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. దీంతో వైద్యులు మంచిపోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే రోజూ వారీ ఆహారపు అలవాట్లే గుండే పోటు ప్రమాదాన్ని నిశ్శబ్దంగా పెంచుతున్నాయని చెబుతున్నారు కార్డియాలజిస్ట్ నిపుణులు. కాగా,గుండెపోటు రాకుండా ఉండాలంటే? మనం ప్రతి రోజూ తీసుకునే ఆహారమే మన గుండెపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసినటువంటి ఆహారపదార్థాల వలన తెలియకుండానే మనమే గుండె సమస్యలను కొనితెచ్చుకుంటున్నామంట. మరీ ముఖ్యంగా అధిక ఉప్పు, అధిక చక్కెరలు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నట్లు కార్డియాలజిస్ట్ నిపుణులు చేసిన ఓ సర్వేలో వెల్లడైనట్లు తెలుపుతున్నారు. కాగా ఏ ఆహారాలకు దూరం ఉండాలంటే? అల్ట్రా–ప్రాసెస్డ్ స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, భోజనం గట్ బాక్టీరియాను అంతరాయం కలిగిస్తాయంట. అంతే కాకుండా ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అధికంగా ప్రాసెస్ చేసిన ఫుడ్ తినడం వలన జబ్బులు,జీవక్రియ సమస్యలు ఎక్కవగా వస్తాయని అందుకే సాధ్యమైనంత వరకు వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. ఎర్ర మాంసం , గుడ్లను కూడా ఎక్కువగా తీసుకోకూడదంట. ఈ ఆహారాలు ుహీూూ స్థాయిలను పెంచుతాయి, దీని వలన చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోయి, గుండెకు రక్తప్రవాహం సరిగా జరగదంట. అందువలన ఇది గుండెపోటుకు కారణం అయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నందున, వీలైనంత వరకు ఈ రకం ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. కొంత మంది ఆహారంలో ఉప్పును ఎక్కువగా తీసుకుంటుంటారు. అయితే ఇలా తీసుకోవడం ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఉప్పు అధికంగా తీసుకోవడం వలన ఇది రక్తపోటు పెరగడానికి కారణం అవుతుందంట. ఇది గుండె ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదని, వీలైనంత వరకు మాసంహారంల, లేదా ఎలాంటిఆహార పదార్థాలు తిన్న అందులో ఉప్పు అధిక మొత్తంలో లేకుండా చూసుకోవాలంట. స్వీట్స్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు. చాలా మంది ఎంతో ఇష్టంగా స్వీట్స్ తింటుంటారు. ఇక చాలా మంది రాత్రి డిన్నర్ చేసిన తర్వాత స్వీట్స్ తినడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతారు. కానీ ఇది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. దీని వలన రక్తంలో చక్కర స్థాయిలు విపరీతంగా పెరుగుతారంట. అంతే కాకుండా దీని వలన త్వరగా బరువు పెరిగే ఛాన్స్ ఉన్నదంట.



## గుండెను కాపాడుతున్న

# వెల్లుల్లి..?


వెల్లుల్లి లేనిది వంటిల్లే ఉండదు. చాలా వరకు ప్రతి ఒక్కరి ఇంట్లో వెల్లుల్లి ఉంటుంది. ఇంది వంట్లో వేయడం వలన ఆహారపదార్థాలకు మంచి రుచిని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మరీ ముఖ్యంగా వెల్లుల్లి ఎక్కవగా తినడం వలన ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట.వెల్లుల్లి లేనిది వంటిల్లే ఉండదు. చాలా వరకు ప్రతి ఒక్కరి ఇంట్లో వెల్లుల్లి ఉంటుంది. ఇంది వంట్లో వేయడం వలన ఆహారపదార్థాలకు మంచి రుచిని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మరీ ముఖ్యంగా వెల్లుల్లి ఎక్కవగా తినడం వలన ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. వెల్లుల్లి రక్తపోటును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అధిక రక్తపోటు గుండెపోటు, స్ట్రోక్‌లకు ప్రధాన ప్రమాద కారకం.దీని వల్లనే చాలా మంది గుండె పోటుకు గురి అవుతున్నారు. అయితే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం లేదా సప్లిమెంట్ రూపంలో తీసుకోవడం వలన ఇది రక్తనాళాల నుంచి రక్తప్రవాహాన్ని మెరుగు పరిచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందంట. వెల్లుల్లిలోని సారం, సిస్టోలిక్, డయాస్టొలిక్ రక్తపోటును తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం వలన ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాకుండా, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అంతే కాకుండా ఇది ధమనులను శుభ్రపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువలన ప్రతి ఒక్కరూ, ప్రతి రోజూ తమ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వలన ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు నిపుణులు. వెల్లుల్లి కేవలం రుచిని పెంచేది మాత్రమే కాదు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ఔషధ గుణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. వెల్లుల్లిలోని అల్లిసిన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అందుకే వెల్లుల్లిని తప్పని సరిగా తీసుకోవాలి. వెల్లులి ఆహారంలో చేర్చుకోవడం వలన ఇది హృదయ సంబంధ వ్యాధులను దూరం చేయడమే కాకుండా, ఇందులో రోగనిరోధక శక్తిని పెంచే పోషకాల కూడా పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిలో విటమిన్లు సి, బి6, మాంగనీస్,సెలీనియం పుష్కలంగా ఉన్నాయి, ఇవన్నీ మెరుగైన రోగనిరోధక పనితీరుకు దోహదం చేస్తాయి. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు,ఫ్లూ వచ్చే అవకాశం తగ్గుతుంది.

## రక్తదానం చేయాలనుకుంటున్నారా?



రక్తదానం ఓ గొప్ప దాతృత్వ కార్యం. ఒక రక్తపు చుక్క విలువైన ప్రాణాన్ని కాపాడుతుంది. అందుకే అవసరమైన సమయాల్లో రక్తదానం చేసేందుకు లక్షలాది మంది ముందుకొస్తుంటారు. అయితే మీరు కూడా రక్తదానం చేస్తారా? రక్తదానం చేసే ముందు కొన్ని ఆహారాలు తప్పక తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తదానం ఓ గొప్ప దాతృత్వ కార్యం. ఒక రక్తపు చుక్క విలువైన ప్రాణాన్ని కాపాడుతుంది. అందుకే అవసరమైన సమయాల్లో రక్తదానం చేసేందుకు లక్షలాది మంది ముందుకొస్తుంటారు. అయితే మీరు కూడా రక్తదానం చేస్తారా? రక్తదానం చేసే ముందు కొన్ని ఆహారాలు తప్పక తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచి రక్తాన్ని ఆరోగ్యంగా చేస్తాయి. అందువల్ల రక్తదానం చేసే ముందు బీట్‌రూట్ తీసుకోవడం మంచిది. అలాగే సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇనుము శోషణను పెంచుతుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. రక్త ప్రసరణను నిర్వహించడానికి సహాయపడుతుంది. గుడ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్, విటమిన్ బి12 వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. రక్తదానం చేసిన తర్వాత వచ్చే అలసట, నీరసాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. పాలకూరలో ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. అందుకే రక్తదానం చేయడానికి ఒకటి లేదా రెండు రోజుల ముందు పాలకూర తీసుకోవడం మంచిది. బాదంలో ప్రోటీన్, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి రక్తదానం చేసిన తర్వాత అలసటను నివారిస్తాయి. నీరు ఎక్కువగా తాగాలి. మన శరీరంలో సగం రక్తం నీటితో తయారవుతుంది. రక్తదాన ప్రక్రియలో మీరు కొంత ద్రవాన్ని కోల్పోయినప్పుడు, రక్తపోటు తగ్గవచ్చు. దీనివల్ల తల తిరుగుతున్నట్లు అనిపించవచ్చు.

## గుడ్లను ఉడకబెట్టేటప్పుడు పగిలిపోకుండా ఉండాలంటే..!



సాధారణంగా చాలా సందర్భాలలో గుడ్లు ఉడకబెడుతున్నప్పుడు అవి వగిలిపోతుంటాయి.. అలా పగిలినప్పుడు గుడ్డు వృధా అయిపోతుంది. సరిగ్గా ఉడకదు. అలా కాకుండా ఉండాలంటే.. గుడ్లని ఉడకబెట్టేటప్పుడు కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుంది. ఇలా చేస్తే పెంకు సులువుగా రావడమే కాదు గుడ్లలో అవసరమైన పోషకాలు చెక్కుచెదరకుండా ఉంటాయి. దీనికి అద్భుతమైన రుచి ఉంటుంది.గుడ్లు ఉడకబెట్టేటప్పుడు వాటికి సరిపడా పెద్ద సైజు గిన్నెను తీసుకోవాలి. గిన్నెలో గుడ్లు మొత్తం మునిగేవిధంగా నీరు పోయాలి. ఇలా చేయడం వల్ల గుడ్లు ఒకదానికొకటి తగలకుండా ఉంటాయి. దాంతో పగలకుండా ఉంటాయి. మీరు గుడ్లు ఉడకబెడుతున్న గిన్నెలోని నీటిలో ఒక టీస్పూన్ ఉప్పు వేయాలి. ఇలా చేస్తే గుడ్లు పగలకుండా ఉంటాయి. ఇలా ఉప్పు నీటిలో గుడ్లను ఉడకబెట్టడం వల్ల వాటి పెంకు తీయటం సులభంగా ఉంటుంది. అలాగే, చాలా మంది కోడిగుడ్లను ఫ్రిజ్‌లో నిల్వ చేస్తుంటారు. నేరుగా వంటకు ఉపయోగిస్తారు. అలా ఎప్పుడు చేయకూడదు. మొదటగా వాటిని గది ఉష్ణోగ్రతకు తీసుకురావాలి. ఆ తర్వాత వాటిని ఉడకబెట్టాలి. మీరు చల్లటి గుడ్లను నేరుగా వేడి నీటిలో ఉడకబెట్టినట్లయితే అవి పగిలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గిన్నెలో నీరు మరుగుతుండగా గుడ్లు ఎప్పుడు అందులో వేయకూడదు. అలావేస్తే గుడ్డు నీటిలోనే పగిలిపోతాయి. ఒక గిన్నెలో 3–4 గుడ్ల కంటే ఎక్కువ ఉడకబెట్టకూడదు. ఇలా కూడా అవి పగిలిపోయే అవకాశం ఉంటుంది. ఇకపోతే, గుడ్లు ఉడకబెట్టేటప్పుడు ఎక్కువ మంట మీద ఉడికించొద్దు. మీడియం వేడి మీద మరిగించాలి. మీరు ఇలా చేస్తే, అది పగలకుండా ఉంటుంది. సుమారు 15 నిమిషాలు ఉడికిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు గుడ్లను వేడి నీటిలో నుంచి తీసి చల్లటి నీటిలో వేయాలి. సుమారు 10 నిమిషాల తరువాత వాటి పెంకులు తీయాలి. గుడ్డు పగలకుండా ఈజీగా వచ్చేస్తుంది.


# రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి..!



రొమ్ము క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధిగా ఉన్నప్పటికీ.. ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతం అవుతుంది. ప్రతి మహిళా తన శరీరంలో జరిగే మార్పులను గమనించడం ఎంతో అవసరం. రొమ్ము క్యాన్సర్ కు సంబంధించి కనిపించే ముఖ్యమైన లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రొమ్ము క్యాన్సర్ అనేది మహిళల్లో సర్వసాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్య. వయసుతో సంబంధం లేకుండా ఎంతో మందిని ఇది ప్రభావితం చేస్తోంది. లక్షణాలను ముందుగానే గుర్తించి.. సరైన వైద్య సహాయం తీసుకుంటే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ప్రతి మహిళా తన శరీరంలో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. రొమ్ము క్యాన్సర్‌కు ముందు కనిపించే కొన్ని ముఖ్యమైన లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రొమ్ముల్లో ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా చిన్న చిన్న వాపులు కనిపించడం సాధారణం కాదు. ఇలాంటి అసాధారణ మార్పు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను కలవడం మంచిది. రొమ్ము చర్మం సాధారణంగా సాఫీగా ఉండాలి. కానీ ఒక్కసారిగా చర్మం లోపలికి లాగబడటం, చిన్న గుంతలుగా మారడం కనిపిస్తే అది హెచ్చరిక కావచ్చు. ఇలాంటి మార్పులు గమనిస్తే వెంటనే డాక్టర్ కి చూపించాలి. అప్పుడప్పుడు వచ్చే నొప్పి సాధారణమే అయినా.. నెలసరి సమయం కాకుండా రొమ్ముల్లో ఏదైనా ప్రత్యేకమైన భాగంలో అనుకోని నొప్పి వస్తుంటే అది ముఖ్యమైన విషయం. ఇది రొమ్ము క్యాన్సర్ కు సూచన కావచ్చు. రొమ్ముల్లోని ముఖ్యమైన భాగం నిపుల్. కొన్ని సందర్భాల్లో ఇది లోపలికి ముడుచుకుపోవడం. ఆకారం మారడం వంటి మార్పులు వస్తే అవి సాధారణంగా కనిపించకపోవచ్చు. అలాంటి మార్పులను గుర్తించిన వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ఇన్ఫెక్షన్లు లేనప్పటికీ రొమ్ము చర్మంపై ఎరుపు రంగు రావడం, పొడిబారడం కూడా రొమ్ము క్యాన్సర్ సూచన కావచ్చు. ముఖ్యంగా ఇవి నిపుల్ చుట్టూ గానీ.. రొమ్ముపై గానీ కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. బిడ్డకు పాలు పట్టినప్పుడు కాకుండా లేదా ప్రసవం జరగని మహిళల్లో కూడా నిపుల్ నుంచి ఏదైనా ద్రవం లేదా రంగుతో కూడిన స్రావం వస్తే.. అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. ఇలాంటి మార్పు గమనించిన వెంటనే డాక్టర్ ను సంప్రదించడం చాలా ముఖ్యం. ఒకవేళ రొమ్ము లోపల గడ్డలా ఉండటం గానీ లేదా చంక భాగంలో గట్టిగా ఉండే మార్పు కనిపిస్తే కూడా అది ఒక ప్రాథమిక సంకేతం కావచ్చు. అన్ని గడ్డలు క్యాన్సర్ కు సూచన కావు.. కానీ నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు అవసరం.

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ప్రతి మహిళ నెలకు ఒక్కసారైనా స్వయంగా తన శరీరంలో మార్పులు గమనిస్తూ ఉండాలి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే డాక్టర్ సలహా తీసుకోవాలి. మొదటి దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే నయం అయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

# ఆకర్షణీయమైన పెదవుల రహస్యం..




## ఇంట్లోనే ఇలా చేయండి చాలు..!

పొడి వాతావరణంలో పెదవులు పొడిబారడం చాలా మందికి ఎదురయ్యే సమస్య. సరైన శ్రద్ధ తీసుకోకపోతే పగుళ్లు పడటానికి దారి తీస్తుంది. అయితే ఈ సమస్యకు ఇంట్లోనే సరళమైన పరిష్కారాలు ఉన్నాయి. పెదవులను ఆరోగ్యంగా, తేమగా ఉంచే చిట్కాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. పొడి వాతావరణంలో చాలా మందికి ఎదురయ్యే సాధారణ సమస్యల్లో ఒకటి పెదవులు పొడిబారడం. బయట వాతావరణం పొడిగా ఉండటం వల్ల మన పెదవులపై తేమ తగ్గిపోతుంది. సాధారణంగా పెదవులకు చెమట గ్రంథులు, వెంట్రుకల రంధ్రాలు ఉండవు. కాబట్టి సహజ తేమను నిలుపుకునే శక్తి వాటికి ఉండదు. దీంతో అవి ఎండిపోయి పగుళ్లు పడే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యను తగ్గించడానికి కొన్ని ముఖ్యమైన అలవాట్లు పాటించాలి. పెదవులు పొడిగా మారడానికి ముఖ్య కారణం శరీరంలో తేమ లేకపోవడమే. అందుకే ప్రతి రోజు కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం వల్ల పెదవులకు అవసరమైన తేమను అందించవచ్చు. పుచ్చకాయ రసం, దోసకాయ రసం, పండ్ల జ్యూసులు లాంటివి తాగడం వల్ల కూడా శరీరంలో తేమ నిలుస్తుంది. పెదవులను పొడిబారకుండా ఉంచడానికి రాత్రిపూట మృదువైన లిప్ బామ్ రాసే అలవాటు చేసుకోవాలి. ఇది పెదవులపై ఒక రక్షణ పొరలా పనిచేస్తూ రాత్రంతా తేమను నిలుపుతుంది. దాని వల్ల ఉదయం పెదవులు మృదువుగా ఉంటాయి. ప్రతి రోజు ఉదయం పళ్లు తోమిన తర్వాత ఒక మృదువైన బ్రష్ తో పెదవులపై సున్నితంగా రుద్దడం ద్వారా చర్మంపై ఉండే మృత కణాలను తొలగించవచ్చు. ఇది పెదవులకు కొత్త మృదుత్వాన్ని ఇస్తుంది. చూడటానికి కూడా బాగుంటాయి. రాత్రి పడుకునే ముందు కొద్దిగా నెయ్యిని లేదా కొబ్బరినూనెను పెదవులపై రాస్తే అవి తేమగా ఉండేలా చేస్తాయి. ఇది పొడిబారడం, పగిలిపోవడం లాంటి సమస్యలు రాకుండా చూస్తుంది. చాలా మంది పెదవులు పొడిగా ఉన్నప్పుడు వాటిని నాలుకతో తడిపే అలవాటు కలిగి ఉంటారు. కానీ ఇది మంచిది కాదు. ఎందుకంటే ప్రతిసారి నాలుకతో తడిపినప్పుడు పెదవులపై ఉండే సహజ నూనె శాతం తగ్గుతుంది. దానివల్ల అవి త్వరగా పొడిబారే ప్రమాదం ఉంటుంది.

విటమిన్ దీ1, దీ2, దీ6 లాంటి విటమిన్లు పెదవుల ఆరోగ్యానికి అవసరమైనవి. కాబట్టి ఇవి ఉన్న ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలాగే వీటితో తయారైన లిప్ క్రీమ్స్ కూడా వాడొచ్చు. పల్చని పండ్ల రసాలు, కొబ్బరి నీరు లాంటి తేమగా ఉండే డ్రింక్స్ లను రోజులో తరచుగా తీసుకోవడం వల్ల శరీరంలోని నీటి స్థాయి సరిగా ఉండి పెదవులలో పొడిబారడం తగ్గుతుంది. పెదవులను తేమగా, మృదువుగా ఉంచాలంటే ఈ చిన్న చిన్న అలవాట్లు చాలా ముఖ్యమైనవి. ఈ సూచనలను పాటిస్తే పొడిబారే సమస్య నుండి బయటపడటమే కాకుండా.. పెదవులను ఆరోగ్యంగా ఆకర్షణీయంగా ఉంచుకోవచ్చు.

# శాస్త్రీయ సంగీతానికి ఇంత శక్తి ఉందా?



భారత శాస్త్రీయ సంగీతానికి ఎవరైన ఫిదా కావాల్సిందే. ఇప్పటివరకు సంగీతం వింటే మనసు కూల్ అవడంతో పాటు ఎమోషన్స్ కంట్రోల్లో ఉంటాయనేది ఒక నమ్మకంగా మాత్రమే ఉండేది. కానీ ఐఐటీ మండి నిర్వహించిన అధ్యయనంలో ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. శాస్త్రీయ రాగాలు మెదడును ఎలా ప్రభావితం చేస్తాయో తెలిపే కొత్త విషయాలు ఈ అధ్యయనంలో వెలుగులోకి వచ్చాయి. భారత శాస్త్రీయ సంగీతానికి ఎంతో అద్భుత చరిత్ర ఉంది. విదేశీయులు సైతం మన సంగీతానికి ముగ్ధులై..దానిని నేర్చుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇది కళారూపకంగా మాత్రమే కాదు ఆరోగ్య పరంగానూ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. అవును ఇండియన్ క్లాసికల్ రాగాలు మెదడు కార్యకలాపాలను ప్రభావితం చేస్తాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఐఐటీ మండి.. ఐఐటీ కాన్పూర్ సహకారంతో నిర్వహించిన అధ్యయనంలో.. శాస్త్రీయ సంగీత రాగాలు శ్రద్ధను పెంచుడంతో పాటు భావోద్వేగ నియంత్రణ, మానసిక స్థిరత్వాన్ని అందిస్తాయని తేలింది. ఒత్తిడి, మెంటల్ ఓవర్‌లోడ్, భావోద్వేగ డిస్‌కనెక్షన్ అన్ని వయసులవారిలో సర్వసాధారణం అవుతున్నాయి. ఈ క్రమంలో భావోద్వేగ సమతుల్యత కోసం ప్రజలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇక్కడే భారతీయ శాస్త్రీయ సంగీతం ప్రత్యేకంగా నిలుస్తుందని ఐఐటీ మండి డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మీధర్ బెహెరా అన్నారు. ప్రతి రాగం నిర్దిష్ట భావోద్వేగ స్థితులను ప్రేరేపిస్తాయని.. ఇది మనస్సుకు ప్రశాంతతను కలిగించి.. ఆనందానికి మార్గనిర్దేశం చేస్తుందని చెప్పారు. 40 మందితో నిర్వహించిన ఈ అధ్యయనంలో భారతీయ శాస్త్రీయ సంగీతం.. నాడీ కార్యకలాపాలలో స్థిరమైన పరివర్తనలకు దారితీస్తుందని, మానసిక ఆరోగ్యానికి సంగీతం ఒక మంచి సాధనంగా పనిచేస్తుందని కనుగొన్నట్లు తెలిపారు. భారతీయ శాస్త్రీయ సంగీతం యొక్క చికిత్సా సామర్థ్యాన్ని ఈ పరిశోధన హైలెట్ చేస్తుంది. ప్రధానంగా రాగ దర్బారి మనస్సును ప్రశాంతంగా ఉంచి.. శ్రద్ధను పెంచుతుంది. పరీక్షలు లేదా ముఖ్యమైన సమావేశాలకు ముందు ఇది సిఫార్సు చేయబడింది. ఇక రాగ జోగియా.. కాన్సన్ ట్రేషన్ నెట్‌వర్క్‌ను పెంచుతుందని.. భావోద్వేగాలను నియంత్రించి ప్రశాంతతను కలిగిస్తుందని తేలింది. కాగా రాగ జోగియా మెంటల్ స్ట్రెస్, దుఃఖాన్ని అదుపుచేయడానికి సహాయపడుతుంది. శాస్త్రీయ రాగాల వల్ల నాడీ కార్యకలాపాలలో గమనించిన మార్పులు యాదృచ్ఛికం కాదని అధ్యయనంలో పాల్గొన్న ప్రొఫెసర్ ఆశిష్ గుప్తా నొక్కి చెప్పారు. భారతీయ శాస్త్రీయ సంగీతం మానసిక ఆరోగ్యానికి శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇది కచ్చితంగా ఆచరణీయ ఫార్ములా అని లక్ష్మీధర్ బెహరా అన్నారు. దాని పునాది ఇప్పటికే బలంగా ఉందని..రాగ చికిత్స మన దేశంలో శతాబ్దాలుగా ఉందని గుర్తు చేశారు. అయితే తాజా అధ్యయనంలో రాగాలకు మెదడు ఎలా ప్రభావితమవుతుందనే అంశాలు శాస్త్రీయంగా ధృవీకరణ

# ఇంట్లో కొత్తగా ఏం చేయాలని ఆలోచిస్తున్నారా.?

## ఈ గ్రీన్ చికెన్ కర్రీ బెస్ట్..



చాలామంది ఇంట్లో కొత్త వంటకం ఏదైన ట్రై చేయాలి అనుకొంటారు. అయితే ఏం చెయ్యాలో తెలియక ఆలోచనలో పడతారు. అలంటివారు ఇంట్లో గ్రీన్ చికెన్ కర్రీ ట్రై చేయండి. ఏది ఎంతో రుచికరంగా ఉంటుంది. అందరికి నచ్చుతుంది. మరి ఈ గ్రీన్ చికెన్ కర్రీ ఇంట్లో తయారుచేసుకోవడం ఎలా.? చికెన్, కొత్తమీర గుప్పెడ, వెల్లుల్లి, పచ్చిమిర్చి, పుదీనా, ఉల్లిపాయ, జీడిపప్పు, మిరియాల పొడి, పసుపు, పెరుగు, గరం మసాలా, నూనె గ్రీన్ చికెన్ తయారీకి కావాల్సిన పదార్థాలు. ముందుగా షాప్ నుంచి తెచ్చుకొని ఉంచుకోవాలి.ముందుగా మీరు షాప్ నుంచి తెచ్చుకున్న చికెన్‌ను మంచి నీటితో శుభ్రంగా శుభ్రంగా కడుక్కొని పక్కన పెట్టుకోవాలి.

కొత్తిమీర, తొక్క తీసిన వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చి , పుదీనా, ఫ్రై చేసిన ఉల్లి ముక్కలు, జీడిపప్పును వేసి పేస్టులా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక బౌల్‌లో కడిగిన చికెన్‌కు ఉప్పు, నల్ల మిరియాల పొడి, పసుపు,పెరుగు, గ్రైండ్ చేసిన గ్రీన్ పేస్టును వేసి బాగా కలుపుకోవాలి. ఒక ప్యాన్‌లో నూనె తీసుకొని స్టౌవ్‌పై వేడి అయిన తర్వాత రెడీగా ఉంచుకున్న చికెన్ మొత్తం వేసి బాగా కలపాలి. తర్వాత మూత ప్యాన్‌పై పెట్టి మీడియం ఫ్లేమ్‌లో మధ్య మధ్యలో కలుపుతూ 15 నిమిసాలు పాటు స్టౌవ్‌పై ఉడికించాలి. 15 నిమిషాల తర్వాత అందులో గరం మసాలా వేసుకోని ముక్క ఉడికిందో లేదో చూసుకొని అవసరం మేరకు ఉప్పును కలుపుకోవాలి. మళ్లీ కాసేపు సిమ్‌లో ఉడికించుకోవాలి. అంతే.. టేస్టీ టేస్టీ గ్రీన్ చికెన్ కర్రీ రడీ అయినట్లే. ఈ కర్రీ రైస్, చపాతీ, పరోటాతో రుచిగా ఉంటుంది. ఇది మీ ప్రియమైనవారికి, పిల్లలకి, కుటుంబ సబ్యులకు కచ్చితంగా నచ్చుతుంది. ఒక్కసారి ట్రై చెయ్యండి.

# వర్షంలో ఎక్కువగా తడుస్తున్నారా.?



చాలామందికి వర్షంలో తడవడం అంటే చాల ఇష్టం. వర్షం వస్తే చాలు ఎప్పుడు తడుస్తూ ఉంటారు. అయితే ఇది కొద్దిసేపు అయితే మాత్రం ఎలాంటి సమస్యలు ఉండవు. ఇది మితిమీరితే మాత్రం అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు నిపుణులు. మరి వర్షంలో ఎక్కువగా తడవడం వల్ల వచ్చి నష్టాలు ఏంటి.? వర్షాకాలంలో నేల, చెట్లపై ఉన్న బ్యాక్టీరియా, వైరస్‌లు గాలిలోకి వ్యాపిస్తాయి. ఈ వైరస్‌లు, బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి జలుబుకు కారణం కావచ్చు. ఇది మాత్రమే కాదు ఈ బ్యాక్టీరియా వల్ల మరికొన్ని సమస్యలు వచ్చే ఆకాశం ఉంది. అయితే, ఈ వైరస్‌లు వర్షం వల్ల మాత్రమే వ్యాపించవు. వేడినీటితో స్నానం చేసి అలవాటు పడిన వ్యక్తులకు, కొద్దిగా చల్లని వర్షపు నీరు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, శరీరంలోని శ్లేష్మాన్ని అధికంగా ఉత్పత్తి చేయడానికి దారితీయవచ్చు. ఈ శ్లేష్మం బ్యాక్టీరియా, వైరస్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, జలుబుకు దారితీయవచ్చు. అయితే, రోజూ చల్లని నీటితో తలస్నానం చేసే వ్యక్తులకు ఈ సమస్య ఉండదు. శరీరాన్ని చల్లని వాతావరణానికి అలవాటు చేసుకోవడం చాలా ముఖ్యం. ఉదయం చల్లని నీటితో తలస్నానం చేయడం, ప్రాణాయామం వంటి వ్యాయామాలు చేయడం, ఇమ్యూనిటీని పెంచే ఆహారం తీసుకోవడం వంటివి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. బత్తాయి రసం, కూరగాయల రసాలు, జామకాయలు వంటివి ఇమ్యూనిటీని పెంచుతాయి. జలుబు వచ్చినప్పుడు, రెండు రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది.ముఖ్యంగా చిన్నపిల్లలకు జలుబు వచ్చినప్పుడు వేడినీటితో ఆవిరి పట్టడం, తేనె కలిపిన వేడినీరు ఇవ్వడం ఉపయోగకరంగా ఉంటుంది. ఇలా చేయడం వల్ల వర్షకాలంలో పిల్లలు జబ్బు పడటం తగ్గుతుంది.

# ప్రతి రోజూ వేడి నీటి స్నానం..
# ఆరోగ్యానికి మంచిదేనా..?

వేడి నీటితో స్నానం చేయడం చాలా మందికి అలవాటు. ఇది శరీరాన్ని రిలాక్స్ చేయడంలో



సహాయపడుతుంది. అయితే దీన్ని ప్రతిరోజూ మితిమీరిన ఉష్ణోగ్రతతో చేయడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మనలో చాలా మందికి ఉదయం లేదా రాత్రి వేళల్లో వేడి నీటితో స్నానం చేయడం అలవాటు. శరీరానికి ఓ రిలీఫ్ లాగా అనిపించే ఈ ప్రక్రియ మన ఆరోగ్యానికి ఎంత వరకు ఉపయోగపడుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. పనుల మధ్య నరాలు, కండరాలు ఒత్తిడితో బాధపడతాయి. అలాంటప్పుడు తక్కువ ఉష్ణోగ్రతతో వేడి నీటితో స్నానం చేయడం శరీరాన్ని రిలాక్స్ చేయడంలో సహాయపడుతుంది. మానసిక ఒత్తిడిని కూడా ఇది కొంతవరకు తగ్గిస్తుంది. ముఖ్యంగా శారీరకంగా అలసిపోయిన రోజుల్లో ఇది ఓ ఉపశమనంలా పనిచేస్తుంది. తీవ్రమైన వేడి నీటితో ప్రతిరోజూ స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థితి నుండి తప్పిపోతుంది. ఇది ఒళ్లు మత్తుగా అనిపించడంతో పాటు అలసటను కలిగించవచ్చు. ఎక్కువ వేడి నీరు శరీరంలోని నీటి సమతుల్యతను కూడా ప్రభావితం చేయవచ్చు. వేడి నీరు చర్మం మీద ఉన్న సహజ నూనె పదార్థాలను తొలగించే శక్తిని కలిగి ఉంటుంది. దీని వల్ల చర్మం పొడిబారడం, చికాకు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చర్మం సహజంగా పొడిగా ఉంటే రోజూ వేడి నీరు మితిమీరిన సమస్యలు తెచ్చిపెట్టవచ్చు. ఆర్థరైటిస్ లేదా కీళ్ల నొప్పుల వల్ల బాధపడుతున్నవారు ఎక్కువ ఉష్ణోగ్రత గల నీటితో స్నానం చేయడం మంచిది కాదు. దీని వల్ల కీళ్లలో వాపు పెరిగే అవకాశం ఉంది. తక్కువ ఉష్ణోగ్రత గల నీటిని ఉపయోగించడం ఎంతో మంచిది. రాత్రి పడుకునే ముందు నెమ్మదిగా వేడి నీటితో స్నానం చేస్తే మానసికంగా ప్రశాంతత కలుగుతుంది. ఇది నిద్ర పట్టడంలో సహాయపడుతుంది. మెదడు కూడా కొంత విశ్రాంతిగా మారి మంచి నిద్రకు దోహదం చేస్తుంది. రోజూ స్నానం చేయడంలో తప్పేమీ లేదు. కానీ నీటి ఉష్ణోగ్రతను శరీర అవసరానికి తగినట్టుగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ వేడి నీరు ఆశించిన ప్రయోజనాల కన్నా హానికరం కావచ్చు. అందుకే మితమైన ఉష్ణోగ్రతతో స్నానం చేయడం ఉత్తమం. వేడి నీటితో స్నానం చేయడం మనకు చాలా ప్రయోజనాలను ఇస్తుంది. అయితే మితంగా మాత్రమే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఎప్పుడూ తగిన ఉష్ణోగ్రతను పాటించడం. అవసరమైతే వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది.

# బిర్యానీ ఆకులో ఇన్ని ?
# పోషకాలున్నాయా..?



బిర్యానీ ఆకు మంచి మసాలా మాత్రమే కాదు.. వాటిలో మంచి ఔషధ గుణాలు సైతం ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుతో వంటకు రుచి పెరగడమే కాకుండా.. ఇవి ఆరోగ్యానికి సైతం మేలు చేస్తాయని చెబుతున్నారు. బిర్యానీ ఆకుల్లో విటమిన్ సి, విటమిన్ ఈ, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి బ్లడ్ కొలెస్ట్రాల్, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ని తగ్గిస్తాయి. బిర్యానీ ఆకులు జీర్ణవ్యవస్థను మెరుగు పరుస్తోంది. ఆహారాన్ని త్వరగా జీర్ణం చేసే ఎంజైమ్‌లను పెంచుతుంది. దీంతో అజీర్తి, మలబద్దకం దరి చేరవు. మూత్ర సంబంధ సమస్యలు, కిడ్నీలో రాళ్లను దూరం చేస్తాయి. బిర్యానీ ఆకుల్లో ఫైటో కెమికల్స్ అధిక మోతాదులో ఉంటాయి. ఇవి షుగర్‌ను నియంత్రిస్తాయి. వీటిని తీసుకుంటే టైప్-2 డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. బిర్యానీ ఆకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి ఎముకల్లో నొప్పి, వాపును తగ్గిస్తాయి. బిర్యాని ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. బ్లోటింగ్, గ్యాస్ వంటి సమస్యల్ని బిర్యానీ ఆకులు తొలగిస్తాయి. బిర్యాని ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వాపు, చర్మం ఎరుపెక్కడం వంటి సమస్యలను తొలగిస్తాయి. బిర్యాని ఆకులు తీసుకుంటే ఆర్థరైటిస్, జాయింట్ పెయిన్స్ తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, ఫైటోకెమికల్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. దీంతో పాటు లివర్, కడుపు సంబంధిత సమస్యల్ని దూరం చేస్తాయి.బిర్యాని ఆకుల్లో ఉండే పోషకాలు గుండె సమస్యలను దూరం చేస్తాయి. బిర్యాని ఆకులను వివిధ రూపాల్లో తీసుకుంటే రక్తప్రసరణ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి బిర్యానీ ఆకులు బాగా ఉపయోగపడతాయి. బిర్యానీ ఆకులను తీసుకుంటే శ్వాస సంబంధిత సమస్యల నుంచి బయిటకుపోవచ్చు. బిర్యాని ఆకులు తింటే ముక్కు దిబ్బడ తగ్గుతుంది. బిర్యానీ ఆకుల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రుని పోగొట్టి జుట్టు ఎదుగుదలకి తోడ్పడతాయి. వీటిలో విటమిన్ ఏ,సితోపాటు ఐరన్, మెగ్నీషియం వంటివి ఇమ్యూనిటీని పెంచుతాయి.

## భూమి పూజకు ముఖ్యమంత్రి కి ఆహ్వానం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు ప్రతిష్టాత్మకముగా నిర్మింపబడు వేద పాఠశాలకు తేదీ 23వ రోజున దేవస్థానం నందు టెంపుల్ సిటీ ప్రాంగణంలో శ్రీ కంచి పీఠాధిపతులవారి దివ్య మంగళ శాసనములతో నిర్వహింపబడు భూమి పూజకు విచ్చేయవలసినదిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి ఆధ్వర్యంలో దేవదాయ శాఖ, దేవస్థానం తరపున ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భవాని శంకర్, క్యాంపు కార్యాలయం నందు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ముఖ్యమంత్రి కి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, దేవస్థాన అనువంశిక ధర్మకర్త భాస్కర్ ఆయన నరసింహమూర్తి, దేవస్థాన ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు శివాలయం ప్రధాన అర్చకులు గౌరీభట్ల నరసింహ రాములు, వేద పండితులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై
# చర్యలు తీసుకోవాలి



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) తమపై అకారణంగా దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పాత గుండ్లపల్లి గ్రామ నాయకులు తాళ్ల లక్ష్మారెడ్డి తాళ్ల భాస్కర్ రెడ్డి తదితరులు కోరారు. పాత గుండ్లపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఒక ఊరేగింపు విగ్రహాన్ని వేరేచోట పెట్టాలని తాము భావిస్తే ఒక నాయకుడు తన వెంట కొంతమందిని తీసుకొని వచ్చి తమను దుర్భాషలాడుతూ తమపై దాడి చేశారని ఆరోపించారు. అకారణంగా తమపై దుర్భాషలాడుతూ తమపై దాడికి దిగిన ఆ నాయకుడు పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ మేరకు వారు పాతగుండ్లపల్లి హనుమాన్ దేవాలయం ఆవరణలో స్థానిక గ్రామ ప్రజలు పెద్ద మనుషులతో సమావేశం నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో స్థానిక పెద్దమనుషులు నాయకులు ఉన్నారన్నారు.

## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.వేసవి సెలవులతో పాటు ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆలయానికి విచ్చేశారు.దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు మూడు గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంటన్నర సమయం పడుతుంది.ఆర్జిత సేవలు,నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు వద్ద వాహనాలు బారులు తీరాయి.

## అప్పులు, నేరాల్లో ఏపీ ముందంజ : పేర్ని నాని

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని (ౡవతీఅఆ ఛీఖఅఆ ) ఆరోపించారు. ఆదివారం కృష్ణ జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన రెండు సంవత్సరాల్లో 3.50 లక్షల కోట్ల అప్పులు( ణవవ్ ) చేశారని దుయ్యబట్టారు.

అప్పులు, నేరాలు, నిరుద్యోగంలో ఏపీ దేశంలోనే ముందంజలో ఉందని విమర్శించారు.వైసీపీ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను, సంస్థను ఆదుకోగా అందుకు భిన్నంగా చంద్రబాబు ఆర్టీసీనీ అమ్మేయడానికి ప్రయత్నిస్తూ ఆ నెపం మహిళలపై వేసేందుకు కుట్ర పన్నుతున్నాడని విమర్శించారు. ఆర్టీసీలో ఉన్న 10 వేల బస్సులను పీఎంఈబస్ స్కీమ్ కింద ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చేస్తామనడం సరైనది కాదని పేర్కొన్నారు.రాష్ట్రంలోని సంపద అంతా చంద్రబాబు, లోకేష్, పవన్, ఎమ్మెల్యేలకే వెళుతుందని ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజల ఆస్తులకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. 2004లో వైఎస్సార్ సీఎం అయ్యుండకపోతే ఆర్టీసీని అమ్మేసేవారని తెలిపారు.

## పెట్రోల్ డీజిల్ ధరలను రద్దు చేయాలని
# ఆందోళన చేపట్టిన: సిపిఎం

**ప్రకాష్ నగర్ సెంటర్ కార్మికుల అడ్డాలో పెద్దఎత్తున ప్రజలతో కలిసి నినాదాలతో నిరసన తెలిపిన: సిపిఎం**

విజయవాడ (ప్రశ్న న్యూస్ ) నాయకులు.రిక్షా బండి పై మోటార్ సైకిల్ ను ఉంచి పెంచుతూ పోతున్న భారాలు భరించలేమని వినూత్న రీతిలో నిరసన.కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు కార్యవర్గ సభ్యులు కరోతి దుర్గారావు మాట్లాడుతూ.కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి మరో భారం మోపింది ఆరు నెలలలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచార సభలలో ధరలు పెంచబోమని పెట్రోల్ డీజిల్ ధరలు పెంచమని నమ్మ బలికిన మోడీ బిజెపి ప్రభుత్వంఫలితాలు వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మరో కానుకగా పెట్రోల్ డీజిల్ ధరలు దొంగ చాటున పెంచేసి తక్షణం అమల్లోకి తీసుకొచ్చారు ఇది ప్రజా ఆమోదం లేని చర్య పెట్రోల్ లీ 112.50పై, డీజిల్ రూ.101 చేరింది.ఇప్పటికే నిత్యవసర వస్తున్న ధరలు విపరీతంగా పెరిగి కొనుగోలుదారులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు పెట్రోల్ డీజిల్ పెరగటం వలన నిత్యావసర సరుకుల ధరలు అన్ని మరింత పెరిగిపోతాయి. ఆయిల్ దిగుబతులు కొరత కారణం చూసి అనివార్యం ధరలు పెరుగుతున్నాయని చెబుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం వాస్తవ విరుద్ధంగా ఉన్నది యుద్ధం పేరుతో వినాశకరమైన విధానాలు అనుసరిస్తున్న అమెరికాకు లొంగిపోయి భారతదేశం ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే పరిస్థితికి బిజెపి ప్రభుత్వం తీసుకొస్తుంది అన్నారు.పొరుగు




దేశాల నుండి దిగుబతులు జరపరాదని ట్రంప్ ఆదేశిస్తే మన దేశ ప్రధాని శిరసావహిస్తూ అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా విమర్శించారు పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలపై భారాలు వేస్తున్నారని అన్నారు అమెరికాకు లొంగిపోయి దాని లోటు భారాన్ని మన దేశ ప్రజలపై వేస్తున్నారు. ఇదే బీజేపీ దేశభక్తి. వారి లొంగుబాటు భారం ప్రజలపై వేస్తున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ప్రజల తరుపున పోరాడుతుందని అన్నారు పెంచిన ధరలు తగ్గించకపోతే సుదీర్ఘ పోరాటానికి సిద్ధపడతామని ప్రభుత్వాలను హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు టీ ప్రవీణ్ చింతల శ్రీనివాస్ ఎస్ కె పిరు సాహెబ్ పి వెంకటరెడ్డి యం సోమేశ్వరరావుడి స్టీఫెన్ బాబు ఎస్ కె నిజాముద్దీన్. నాయకులు బొంగు రాంబాబు జి శ్రీరామ్. టి శ్రీను. జి వెంకటేశ్వరరావు యం నాగార్జున. వి సుందర రామరాజు పి సాంబిరెడ్డి. స్థానికులు బిల్డింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్క జనసైనికులు,
# మహిళలు సన్నధమై ఉండాలి

- జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు
- అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన పోరాడే తత్వం జన సైనికులు, వీర మహిళల్లో ఉంది.
- నిబద్ధత, క్రమశిక్షణ, పోరాడే తత్వాలను పవన్ కళ్యాణ్ మొదటినుండి జన సైనికులు వీర మహిళలకు నేర్పారు.
- పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు వెల్లడి.

ఏలూరు (ప్రశ్న న్యూస్)జనసేన పార్టీకి జన సైనికులు, వీర మహిళలు అసలైన బలమని, వారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన విషయాలు చర్చించుటకై ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సన్నధమై ఉండాలని సూచించారు. జనసైనికులు అభిమతం మేరకే జనసేన పార్టీ ముందుకు సాగుతుందన్నారు. మనం అధికారంలో ఉన్న, లేకున్నా, ప్రజల కోసం పోరాడే జనసైనికులు, వీర మహిళలు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమే అని అన్నారు. నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజల కోసం పోరాడే తత్వాలను జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదటి నుండి జనసైనికులకు నేర్పారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా జనసేన కార్యకర్తలు, వీర మహిళల తరఫున తాను పోరాడుతానని ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ఉద్ఘాటించారు. జనసేనలో జనసైనికులు, వీర మహిళలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక వ్యవస్థను రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేస్తారని అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఏలూరులో పలు కమిటీలను వేయనున్నామని, అందుకు జనసైనికులు, వీర మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎవరైతే పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నారో, వారికి జనసేన పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఏలూరులో సైనికులు జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగించాలని, ఎన్డీఏ కూటమికి అంకితభావంతో కట్టుబడి పని చేయాలన్నారు. 62 డివిజన్ లోను పోటీ చేసే శక్తిని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు సమాయత్తం చేసుకోవాలి.

రాబోయే రోజుల్లో ఏలూరు జనసేన పార్టీలో పలు కమిటీలను వేయనున్నామని, దానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు రాఘవయ్య చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణి, రాష్ట్ర చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్,జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి



తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకి పండు, కార్పొరేటర్లు పొలిమేర దాసు, కోయ సత్తిబాబు, నగర అధ్యక్షులు వీరంకి పండు, అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు..

# చలివేంద్రాలతో ప్రజలకు ఊరట

- ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం.
- 15 వ డివిజన్ చిరంజీవి బస్టాండ్ వద్ద డివిజన్ ఇంచార్జి పైడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.
- ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.

ఏలూరు (ప్రశ్న న్యూస్)ఏలూరులో ఎండతీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే బడేటి చంటి, జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఆదివారం 15 వ డివిజన్ చిరంజీవి బస్టాండ్ వద్ద జనసేన పార్టీ 15 వ డివిజన్ ఇంచార్జి పైడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చదివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరులో ఎండ తీవ్రత రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

ఈ సంవత్సరం అధిక శాతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,నగర జనసేన అధ్యక్షుడు వీరంకిపండు, నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణి, చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జనసేన నగర గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జనసేన నాయకులు బోండా రాము నాయుడు, సరిది రాజేష్, బెజవాడ నాగభూషణం, వల్లూరి రమేష్, కూనిశెట్టి మురళికృష్ణ, జనపరెడ్డి తేజ ప్రవీణ్, గొడవర్తి నవీన్, టిడిపి డివిజన్ ఇంచార్జి



కోన మాణిక్యం, కో ఇంచార్జి కంచరపు దేవేంద్ర, నాయకులు ఆవుల చంద్రం, కోమూరి వెంకటేశ్వరరావు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు



# తమిళ దర్శకుడు వేధించాడు..


## - నాపై కేసు పెట్టారు

### - లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు.కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు.ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.

# 'పెద్ది' కథకు ఇన్‌స్పిరేషన్

# ఎవరో చెప్పేసిన బుచ్చిబాబు




నిజ జీవిత కథల ఆధారంగా సినిమాలు రావడం కొత్తేమీ కాదు. రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా వెనుక ఉన్న అసలు కథను దర్శకుడు బుచ్చిబాబు సనా తాజాగా వెల్లడించారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రకు తన ఊర్లోని ఓ యువకుడే స్ఫూర్తి అని చెప్పారు. తమ గ్రామంలోని పెద్దిరాజు అనే యువకుడిని ఆధారంగా చేసుకుని ఈ పాత్రను డిజైన్ చేసినట్లు బుచ్చిబాబు వెల్లడించారు. ఆ యువకుడు రోజువారీ కూలీగా పని చేసేవాడని, అతనికి క్రికెట్, బాస్కెట్‌బాల్ ఆటల్లో మంచి ప్రతిభ ఉండేదని తెలిపారు. స్థానికులు అతనికి డబ్బులు ఇచ్చి మరీ తమవైపు ఆడించుకునేవారని వివరించారు. అతన్ని చూసినప్పుడల్లా మంచి సినిమా క్యారెక్టర్ కనిపిస్తుండేదని బుచ్చిబాబు తెలిపారు. ఆ ఆలోచనే 'పెద్ది' సినిమాకు పునాదిగా మారిందని చెప్పారు. దర్శకుడు సుకుమార్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఓ గుడిలో, హైదరాబాద్ ఓఆర్‌ఆర్ రోడ్డుపై కూర్చుని ఈ స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు వివరించారు. రామ్ చరణ్ ఎలాంటి మార్పులు చెప్పకుండా ఈ కథను ఒప్పుకోవాలని దేవుణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. అలాగే జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో రామ్ చరణ్ ఒక బెల్లం ఫ్యాక్టరీలో పనిచేసే యువకుడిగా కనిపిస్తారని బుచ్చిబాబు వెల్లడించారు. చరణ్ నటనపై పూర్తి నమ్మకంతో ఉన్నానని, భవిష్యత్తులో ఇంత శక్తిమంతమైన పాత్రను తాను రాయలేనని అన్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# చిన్ననాటి జ్ఞాపకాల

## 'సమ్మర్ హాలీడేస్'



బాల నటులు రోహన్, అరుణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం రోహన్ పుట్టిన రోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. వేసవి సెలవుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చే అందమైన కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సింజిత్ యెర్రవల్లి, దర్శకత్వం: శ్రీకర్.

# విల్లాలీ వీరనే..

# వీరమణికంఠనే



అగ్ర హీరో రవితేజ 'ఇరుముడి' సినిమా టైటిల్ ప్రకటించిన నాటి నుంచే సినిమాపై పాజిటివ్ బజ్ మొదలైంది. తండ్రీకూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో సాగే సినిమాగా దీన్ని ప్రమోట్ చేయడం, హీరో అయ్యప్ప మాల ధరించి ప్రచార చిత్రాల్లో కనిపించడం, పడిపూజకు చెందిన వాతావరణం.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఈ సారి రవితేజకు హిట్ పక్కా అని అంతా ఫిక్స్ అయిపోయారు. ఇదిలావుంటే.. చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ తన ట్విటర్(ఎక్స్) ద్వారా ఈ సినిమాకు చెందిన ఓ తాజా అప్‌డేట్‌ని అభిమానులతో పంచుకున్నారు అయ్యప్ప భజన కీర్తనల్లో 'విల్లాలీ వీరనే.. వీరమణి కంఠనే..' భజన గీతానికి ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. అయ్యప్ప పడిపూజ సమయాల్లో ఈ పాట పాడితే పూనకాలతో అయ్యప్పస్వాములంతా ఊగిపోతుంటారు. దక్షిణ భారతంలో బాగా డిమాండ్ ఉన్న ఈ పాటను 'ఇరుముడి' దర్శక,నిర్మాతలు అంగీకరిస్తే సినిమాలో పెడతామని చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ గతంలో చెప్పారు. తాజాగా ఆయనే స్వయంగా దర్శక,నిర్మాతలను ఒప్పించి ఈ సినిమాలో ఆ పాటను పెట్టినట్టు తన ఎక్స్ ద్వారా అధికారికంగా తెలిపారు. ఈ పాటకు థియేటర్లలో పూనకాలు రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ప్రియా భవానీశంకర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం: శివ నిర్వాణ, నిర్మాణం: మైత్రీ మూవీమేకర్స్.

# కొలనులో వికసించిన

# తెల్ల కలువలా



హవీష్ కథానాయకుడిగా రూపొందుతున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'. కావ్య థాపర్ కథానాయిక. త్రినాథరావు నక్కిన దర్శకుడు. కోనేరు సత్యనారాయణ, కోనేరు నిఖిల నిర్మాతలు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ రెండోవారంలో విడుదల కానున్నది. బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీపై ఈ సినిమాలో ఓ ప్రత్యేక గీతాన్ని తెరకెక్కించారు. ప్రచారంలో భాగంగా శనివారం ఆ పాటకు సంబంధించిన పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఓ అందమైన మహల్ మధ్య వెండిరంగులో మెరుస్తున్న దుస్తులలో, కొలనులో వికసించిన తెల్ల కలువలా కనిపిస్తున్న నర్గీస్ ఫక్రీని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిశోర్, మురళీశర్మ, వీటీవీ గణేశ్, గోపరాజు రమణ, హరితేజ, మహతి, రూపలక్ష్మి తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పీ.

# నడిరోడ్డుపై పావలా శ్యామల..

### అండగా నిలిచిన నిర్మాత దిల్ రాజు

తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ నడిరోడ్డుపై నిస్సహాయ స్థితిలో కనిపించిన సీనియర్ నటి పావలా శ్యామలను ఆదుకునేందుకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు ముందుకు వచ్చారు. ఆమె దయనీయ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి ఆమె పూర్తి వైద్య బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఒకప్పుడు తన నటనతో తెలుగు ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల ప్రస్తుతం వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత రాత్రి చికిత్స కోసం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా డబ్బు లేదనే కారణంతో యాజమాన్యం చేర్చుకోవడానికి నిరాకరించింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్యామల, ఆమె కుమార్తెను క్యాబ్ డ్రైవర్ నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆర్కే ఫౌండేషన్ సహాయంతో ఆమెను ఆదుకున్నారు. పావలా శ్యామల దీనస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం దిల్ రాజు దృష్టికి వెళ్లింది. వెంటనే చలించిపోయిన ఆయన, తన బృందాన్ని అప్రమత్తం చేశారు. పావలా శ్యామల ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని, స్వయంగా ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల వివరాల ప్రకారం పావలా శ్యామల పిత్తాశయం (గాల్‌బ్లాడర్) సమస్యతో పాటు, అధిక క్రియాటినిన్ స్థాయిలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు





తెలిపారు. "శ్యామలకు అత్యుత్తమ వైద్యం అందించండి. ఖర్చుల గురించి ఆందోళన అవసరం లేదు. పూర్తి బాధ్యత నేను తీసుకుంటాను. నా మేనేజర్లు మీతో టచ్‌లో ఉంటారు" అని దిల్ రాజు వైద్యులకు భరోసా ఇచ్చారు. దిల్ రాజు బృందం ఆసుపత్రికి వెళ్లి శ్యామలను పరామర్శించగా ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తనకు అండగా నిలిచిన దిల్ రాజుకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. "దిల్ రాజు మాకు దేవుడితో సమానం

. ఆయన కచ్చితంగా సహాయం చేస్తారని అమ్మ ఎన్నోసార్లు చెప్పింది. ఆ నమ్మకమే నిజమైంది" అని పావలా శ్యామల కుమార్తె అన్నారు. కష్టకాలంలో ఉన్న ఒక సీనియర్ కళాకారిణిని ఆదుకోవడానికి దిల్ రాజు చూపిన చొరవ పట్ల సినీ వర్గాలు, నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




తార్నాక(ప్రశ్న న్యూస్) కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంత్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం త్వరలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరుల అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్చించారు. తమ సమస్యల పరిష్కారం కోసం భవిషత్తు కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం అధ్యక్షుడు జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో మట్టి పాత్రల ఉత్పత్తి కోసం ప్రభుత్వం జీవోలు అమలు చేయాలన్నారు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తి పాలక వర్గంతో 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మరులకు వృత్తి శిక్షణ కేంద్రాలు 33 జిల్లాల్లో ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తిదారులకు 5000/- పెన్షను ఇవ్వాలన్నారు. కుమ్మరలను ను బీసీ బి నుండి బీసీ ఏ కి మార్చాలని, అంతేకాకుండా కుమ్మరుల ఆత్మ గౌరవ భవనానికి 5 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కవయిత్రి మొల్ల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, డా. కంభంపాటి సత్యనారాయణ, మంచి రాజలింగం, బండారి భిక్షపతి, కే.లక్ష్మీ నారాయణ, టీకే శ్రీనివాస్, చందర్ రావు, వీరేశం, రామచందర్, నాగపురి నాగేష్, శ్యాం కుమార్, ఏరుకొండ శ్రీనివాస్, రాచకొండ కృష్ణయ్య, గుండాల గోవర్ధన్, జిల్లల శంకర్, సాయిలు, అశోక్, నాంపల్లి శ్రీనివాస్, మల్లెల ఉషారాణి, ఎగిరిశెట్టి వీరయ్య, నిమ్మలురీ శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్త మిత్ర బృందం నుంచి 124వ ఆర్థిక సాయం



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన మూషణం రాజు గౌడ్ ఇటీవల తన కుమార్తె వివాహ పత్రికలు పంచుతూ వెళ్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే సుమారు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో భార్య, పిల్లలు సేవలందిస్తూ సమాజం సహకారం కోరుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆపన్న హస్త మిత్ర బృందం సభ్యులు స్పందించి, రాజు గౌడ్ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదనంగా కార్యక్రమం జరుగుతున్న సమయంలో సభ్యులు వ్యక్తిగతంగా స్పందించి హనుమాన్ దాస్ రూ.1,000, మంగలి సాయి రూ.2,000 సహాయం చేశారు.ఇంకా సహాయం చేయదలచిన వారు ఫోన్ నంబర్లు 63051 84004 ను సంప్రదించవచ్చని బృంద సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షులు కొలిచెల్మే స్వామి, సభ్యులు మంగలి సాయి, కావ్య, రేఖ దేవి, రాణి, శైలజ, సత్యనారాయణ, రాంబాబు, శ్రీనివాస్, కనకరాజు, విజయ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, హనుమాన్ దాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులు రేణుక, కళ్యాణి హాజరయ్యారు.

# ప్రజ్ఞాపూర్ విద్యార్థికి
# తెలంగాణ ఎప్‌సెట్‌లో 157వ ర్యాంక్



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌కు చెందిన ఆడెపు నర్సింహులు -- భవాని దంపతుల కుమారుడు ఆర్య చాణక్య తెలంగాణ ఎప్‌సెట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 157వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటాడు.హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆర్య చాణక్య ఇప్పటికే ఇంటర్‌లో 988 మార్కులు సాధించగా, జేఈఈ మెయిన్స్‌లో 99.65 పర్సంటైల్ పొందాడు. తాజాగా ఎప్‌సెట్‌లోనూ అద్భుత ర్యాంక్ సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించాడు.ఈ సందర్భంగా ఆర్య చాణక్య మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్‌లో కూడా మంచి ర్యాంక్ సాధించడమే తన లక్ష్యమని తెలిపారు.గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన ఆర్య చాణక్యను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# గజ్వేల్‌లో దొంగల కన్ను..
# ఆరుబయట నిద్రిస్తే జాగ్రత్త



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) ఎండాకాలంలో రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని గజ్వేల్ పట్టణంలో గొలుసు దొంగతనాలు జరుగుతున్నాయి. ఇటీవల పలుచోట్ల చైన్ స్నాచింగ్ ఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ సందర్భంగా గజ్వేల్ సీఐ రవికుమార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాత్రి సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే నిద్రించాలని, మహిళలు బంగారు ఆభరణాలు ధరించి బయట పడుకోకూడదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన బంగారు ఆభరణాలు మరియు వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సీఐ రవి కుమార్ తెలిపారు.

# వాలెడిక్టరీ అండ్ రికగ్నిషన్ డే ఘనంగా నిర్వహణ



గజవెల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల 7వ రోజు "వాలెడిక్టరీ అండ్ రికగ్నిషన్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వారం రోజుల పాటు కొనసాగిన విద్యా, సాంస్కృతిక, అవగాహన మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఈ సందర్భంగా ముగింపు పలికారు. విద్యార్థినులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలు, ప్రతిభా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నేషనల్ లెవెల్ ఫుట్‌బాల్‌లో ప్రతిభ కనబరచిన దీ.వా౩. లైఫ్ సైన్సెస్ విద్యార్థిని సోనీని, ఆస్ట్రేలియాలోని జు యూనివర్సిటీ లో మాస్టర్ అఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులో సీటు సాధించిన ఆర్. నమితను, జిజ్ఞాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అభినందించారు.అలాగే కళాశాల సీనియర్ అధ్యాపకులు డా. పి. జయరాజు (హిస్టరీ), డా. శోభారాణి (ఇంగ్లీష్) కళాశాలకు అందించిన సేవలను కొనియాడారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఉద్యోగాలు సాధించిన 105 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలపై సమగ్ర నివేదిక సమర్పించగా, అనంతరం ఓటు ఆఫ్ థ్యాంక్స్‌తో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. "విద్య కోసం కలిసికట్టుగా – అభివృద్ధి కోసం సమష్టిగా" అనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బాధిత కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఇమ్మడి శివలక్ష్మి - జహంగీర్



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) జగదేవపూర్ మేజర్ గ్రామానికి చెందిన పేర్ల చిన్న సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఇమ్మడి శివలక్ష్మి -- జహంగీర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి కరుణాకర్, అమర రాము, తాటిపాముల ఆంజనేయులు, కొత్త మధుసూదన్ రెడ్డి, ఎం.డి అజీజ్ , దండే వెంకటేష్, రాగుల మల్లేష్, ఎర్ర సత్యం, సిద్దిరాళ్ల సురేష్, వద్ది సాయి కుమార్ తదితరులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాన్యూస్ అధినేత వంశీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

- ఆర్ఎస్ పునీత్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- మీడియా ముసుగులో బీజేపీ కోవర్ట్ గా వంశీ వ్యవహారం
- బీఆర్ఎస్ పార్టీ నాయకులు : కొంకటి శేఖర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజకీయ ప్రయోజనాల కోసం మీడియా వేదికలను దుర్వినియోగం చేయడం తగదని బీఆర్ఎస్ నాయకుడు కొంకటి శేఖర్ మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనయుడు పునీత్‌పై మహాన్యూస్‌లో నిర్వహించిన పోల్స్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో నిందితుడు బండి భగీరథ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అలాంటి సందర్భంలో ఆయన కుమారుడిని లక్ష్యంగా చేసుకొని "నీతి పరుడా?" అంటూ పోల్స్ పెట్టడం మహాన్యూస్ అధినేత వంశీ కుసంస్కారాన్ని బయటపెట్టిందన్నారు.మీడియా ప్రతినిధిగా వ్యవహరించాల్సిన వ్యక్తి రాజకీయ పక్షపాతం చూపుతూ బీజేపీ కోవర్ట్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో ఆసక్తి ఉంటే నేరుగా బీజేపీలో చేరాలని, కానీ మీడియా పేరుతో వ్యక్తిగత దూషణలు చేయడం ఆపాలని హెచ్చరించారు.ఇలాంటి చిల్లర ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని, లేదంటే తెలంగాణ ప్రజలు మహాన్యూస్ ఛానల్‌ను బహిష్కరించే పరిస్థితి వస్తుందని కొంకటి శేఖర్ పేర్కొన్నారు.

# బీరవెల్లి నర్సింగరావు కుటుంబానికి
# మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, స్తంభంపల్లి గ్రామానికి చెందిన బీరవెల్లి నర్సింగరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బీరవెల్లి వెంకటేశ్వరరావు, సాగర్‌రావును కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి శంకర్, చింతపల్లి వెంకట్ రెడ్డి, బోయిని రాజు, చెన్నాడి వెంకటేశ్వరరావు, అక్కెనపల్లి కరుణాకర్, బత్తిని కమల్ గౌడ్, బాపు రెడ్డి, ముత్యపు ఎల్లయ్య, అక్కెనపల్లి మధుకర్, కోడూరి చందు, రాజిరెడ్డి, విజయ్, మోహన్ దాస్, కార్తీక్, రమేష్, శ్రీనివాస్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ప్రజలకు తాగునీరు అందిస్తున్న వార్డు సభ్యురాలు సులోచన

- సామాన్య కుటుంబం నుంచి ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్న 7వ వార్డు సభ్యురాలు
- గ్రామాభివృద్ధిలో సులోచన
- నర్సయ్య దంపతుల సేవలు అభినందనీయం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యురాలు ఎలగందుల సులోచన ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఆమె, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగి గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడుతున్న నేపథ్యంలో, ప్రజల ఇబ్బందులను గుర్తించిన సులోచన తన సొంత నిధులతో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసి 7వ వార్డులో అవసరం ఉన్న కుటుంబాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజల అవసరాల కోసం స్వయంగా ముందుకు వచ్చి సేవలు అందించడం పట్ల వార్డు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సామాన్య కుటుంబానికి చెందిన సులోచన ఉపాధిహామీ పనులు, వ్యవసాయ కూలీ పనులు చేస్తూ వచ్చిన ఆదాయంతో ప్రజా సేవ చేయడం గ్రామస్థులను ఆకట్టుకుంటోంది. మరోవైపు ఆమె భర్త నర్సయ్య గ్రామ పంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు.ఆర్థికంగా పెద్దగా స్థోమత లేకపోయినా ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ సేవలు అందిస్తున్న సులోచన దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా గెలిచిన తర్వాత కూడా ప్రజల మధ్య ఉంటూ సేవ చేయడం అభినందనీయమని 7వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# యోగా మన ఆయుధం అయితే
# ఆరోగ్యం మన బానిస అవుతుంది



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో 14వ వార్డు భారత్ నగర్ గోదాం వద్ద దేవసాని అనిత యోగా గురూజీ, కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యోగా అనేది ప్రతి రోజు ఉదయం చేసే ఉత్తమ ఆరోగ్య సాధనమని తెలిపారు. నిత్యం యోగా, మెడిటేషన్ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు బీపీ, షుగర్ వంటి సమస్యలను కూడా నియంత్రణలో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు.వేసవి సెలవులు కావడంతో మహిళలు, పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళలకు కొంత ఖాళీ సమయం లభించే ఈ సమయంలో రోజుకు ఒక గంట యోగాకు కేటాయించాలని సూచించారు. యోగా ఎలా చేయాలి, ఎందుకు చేయాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ బృందం గురూజీలు నాగభూషణం, ఆనంద్, నాగేందర్, రాజు, నవీన్, కృష్ణమూర్తి, రవి, భూపతి, రాము, రాంప్రసాద్, కైలాస్ రాజు, ప్రభు, కిషన్, విజయలక్ష్మి సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నెదర్లాండ్‌లో ప్రధాని మోదీకి స్వాగతం
# పలికిన గజ్వేల్ వాసి గాడిపల్లి అనూప్




గజ్వేల్ (ప్రశ్న న్యూస్) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా గజ్వేల్‌కు చెందిన బీజేపీ యువ నాయకుడు, పద్మశాలి సంఘం యువజన విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గాడిపల్లి అనూప్ ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఇటీవల నెదర్లాండ్ వెళ్లిన అనూప్, ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా స్వాగత బ్యానర్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా గాడిపల్లి అనూప్ మాట్లాడుతూ, "విశ్వగురు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ ఉందన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో భారత్--నెదర్లాండ్స్ మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు." అని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి కొనసాగుతుంది:ఏపిడబ్ల్యూజేఎఫ్

ఏపిడబ్ల్యూజేఎఫ్ - ఏపీబీజేఏ ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభలో జంపాల సీతారామయ్య హామీ




ఎన్టీఆర్ జిల్లా (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభ మైలవరం నియోజకవర్గ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫెడరేషన్ నాయకుల మార్గదర్శకత్వంలో జిల్లా నాయకులు ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మహాసభలో పాల్గొన్న జంపాల సీతారామయ్య కు ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం రాఘవులు ,నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సల్మాన్,ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా శివకృష్ణ ఆయనకు పెన్ను డైరీ బహూకరించారు.అనంతరం జంపాల మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో, ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో గత రెండు దశాబ్దాల్లో రెండుసార్లు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మూడో దశాబ్దంలో కూడా జర్నలిస్టుల కోసం మరోసారి ఇంటి స్థలాల కేటాయింపుకు కచ్చితంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

# జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్రను పోషిస్తోంన్న: టిటిడి

**- స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు**
**- 89.40 శాతం పచ్చదనంతో కళకళలాడుతున్న తిరు గిరులు**
**అరణ్య సంపద పరిరక్షణలో టీటీడీ అటవీ శాఖ దేశంలోనే అగ్రగామి**
**- స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు**

తిరుపతి (ప్రశ్న న్యూస్) తిరుమల తిరుపతి దేవస్థానముల అటవీ శాఖ 1980 సంవత్సరం నుండి శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. తూర్పు కనుమల్లో విస్తరించిన పవిత్ర శేషాచల పర్వత శ్రేణుల్లోని అరణ్య ప్రాంతాలను సంరక్షిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్రను పోషిస్తోంది.టీటీడీ అటవీ విభాగ పరిధిలో మొత్తం 2719 హెక్టార్ల విస్తీర్ణంలో అరణ్య ప్రాంతం ఉండగా, తాజా ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక (ఐ



యస్ ఫ్ ఆర్) ప్రకారం 89.40 శాతం మేర అటవీ ప్రాంతం నమోదు కావడం విశేషం. ఇది దేశంలోనే అత్యుత్తమైన స్థానంలో టీటీడీని నిలిపింది. సుమారు 2431 హెక్టార్లలో అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఇవి కార్బన్ నిల్వలు, వాతావరణ నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణకు ముఖ్యంగా దోహదపడుతున్నాయి.

### వివిధ అటవీ సిబ్బంది విధులు..

టీటీడీ అటవీ విభాగాన్ని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు చొప్పున మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. ప్రతి రేంజ్‌ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తున్నారు. ఫీల్డ్ స్థాయిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో అటవీ పరిరక్షణ చేపడుతున్నారు.

### అటవీ సంరక్షణ చర్యలు..

అటవీ సంపద సంరక్షణలో భాగంగా 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పహారా నిర్వహిస్తూ అక్రమ చెట్ల



నరికివేత, వేట చర్యలను అరికడుతున్నాయి. అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక ఫైర్ లైన్లు నిర్వహించడంతో పాటు శిక్షణ పొందిన బృందాలు వేగంగా స్పందించి 100 శాతం వరకు అగ్నిమాపక చర్యలు చేపడుతున్నాయి. ప్రతి సంవత్సరం 26.5 లక్షల చదరపు మీటర్ల మేర ఫైర్ లైన్లు నిర్వహిస్తున్నారు.

### 576 హెక్టార్లలో స్వదేశీ మొక్కల పెంపకం..


జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టింది. ఈ మేరకు 576 హెక్టార్లలో స్థానిక జాతులైన రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి, గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు వంటి మొక్కలను దశలవారీగా నాటుతున్నారు. ఇప్పటివరకు 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి.

### ప్రత్యేక నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరా..

టీటీడీ పరిధిలోని నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లలో ప్రత్యేక నర్సరీలను నిర్వహిస్తూ స్థానిక జాతుల మొక్కలు, అలంకార మొక్కలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలను ఈ నర్సరీల ద్వారా సరఫరా చేస్తున్నారు.

### ఏనుగులు, చిరుతలు సహా వన్యప్రాణుల రక్షణకు చర్యలు..

శేషాచల అరణ్యాల్లో ఏనుగులు, చిరుతలు, ఎలుగుబంట్లు, పాములు వంటి అనేక వన్యప్రాణులు నివసిస్తున్నాయి. మానవ – – వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు, గాయపడిన



జంతువులను రక్షించేందుకు టీటీడీ అటవీ విభాగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని అటవీ ప్రాంతాల్లో జంతువుల దాహార్తి తీర్చేందుకు సాసర్ పిట్స్ (ప్రత్యేక నీటి గుంతలు) ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపడం జరుగుతోంది. దీంతో నీటి కోసం అడవి జంతువులు మానవ ప్రాంతంల్లోకి వచ్చే అవకాశాలు పూర్తిగా తగ్గడం జరిగింది. అలాగే దర్శన క్యూ లైన్ ప్రాంగణాల్లో మూడు స్నేక్ రెస్క్యూ బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచడం జరుగుతోంది.అదేవిధంగా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరమైన చెట్లను గుర్తించి తొలగించడం, గాలివానల కారణంగా పడిపోయిన చెట్లను తొలగించడం, రహదారుల పక్కన చెట్ల కొమ్మలను క్రమం తప్పకుండా తొలగించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### ఆలయ పూజ కైంకర్యాలలో అటవీ శాఖ పాత్ర..

అలాగే తిరుమల టీటీడీ ఆలయ అవసరాల కోసం శ్రీగంధం చెక్కలు, వంట చెరుకు, దర్భ గడ్డి, ఇతర పూజా సామగ్రిని టీటీడీ ఫారెస్ట్ విభాగం సమకూరుస్తోంది. తిరుమల, తిరుపతిలోని రహదారి డివైడర్లు, ఉద్యానవనాలు, పచ్చదన అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. మొత్తం 24 కిలోమీటర్ల మేర రహదారి డివైడర్లు, 25 ఉద్యానవనాలను సంరక్షిస్తోంది.

### ఔషధ వనాల పెంపకం..

### అరుదైన ఔషధ గుణాలు కలిగిన వృక్ష జాతుల

పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన టీటీడీ, ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను కూడా సరఫరా చేస్తోంది.
ప్రస్తుతం పవిత్ర వనం, దివ్య ఔషధ వనం, పాలమనేరు టింబర్ ప్లాంటేషన్, వన్యప్రాణి ఘర్షణల నివారణకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం, కొండల పచ్చదనం పెంపు వంటి పలు కీలక ప్రాజెక్టులను టీటీడీ ఫారెస్ట్ విభాగం అమలు చేస్తోంది. పవిత్ర అరణ్య సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వారసత్వాన్ని అందించడం టీటీడీ అటవీ విభాగం ప్రధాన లక్ష్యంగా పని చేస్తుంది

# భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్

**- గంటకు 12,000 కిలోమీటర్ల వేగం, 1,500 కిలోమీటర్ల దాడి పరిధి**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. శత్రు దేశాల భారీ యుద్ధ నౌకలను, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను సైతం సముద్రంలోనే జలసమాధి చేయగల అత్యంత శక్తివంతమైన హైపర్‌సోనిక్ క్షిపణిని అభివృద్ధి చేసింది. దీనిని 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్'గా అభివర్ణిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో చైనా కదలికలకు చెక్ పెట్టేలా దీనిని రూపొందించడం విశేషం. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఈ లాంగ్ రేంజ్ యాంటీ-షిప్ హైపర్‌సోనిక్ మిస్సైల్ (ఎల్‌ఆర్-ఏఎస్ హెచ్‌ఎం)ను దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇది సుమారు 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. గంటకు దాదాపు 12,000 కిలోమీటర్ల (మాక్ 8 నుంచి 10) అసాధారణ వేగంతో ప్రయాణించడం దీని అతిపెద్ద బలం. ఈ వేగం కారణంగా శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దీనిని గుర్తించి అడ్డుకోవడం దాదాపు అసాధ్యం. ఒక వేళ రాడార్ పై కనిపించినా, శత్రు దేశాలు స్పందించేలోపే లక్ష్యాన్ని ఛేదించగల సామర్థ్యం ఆ మిస్సైల్ సొంతం. ఇది 1500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 7 నిమిషాల 30 సెకన్లలోనే చేరుకుంటుంది అంటే దీని సత్తా ఏంటో అర్థమవుతుంది. చైనా నిర్మించిన అత్యాధునిక 'ఫ్యుజియాన్' విమాన వాహక నౌకను కూడా ఇది నిమిషాల్లో ధ్వంసం చేయగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ క్షిపణి, భారత నౌకాదళంతో యూజర్ ట్రయల్స్‌కు సిద్ధమవుతోంది. ఇటీవల ఒడిశా తీరంలో జరిపిన పరీక్షలు విజయవంతమయ్యాయి. 2027-28 మధ్యలో తుది ట్రయల్స్ ప్రారంభించి, 2029-30 నాటికి పూర్తిస్థాయిలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంలో భాగంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు ఓ కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ క్షిపణి వ్యవస్థ అందుబాటులోకి వస్తే హిందూ మహాసముద్రంలో భారత భద్రతా సామర్థ్యం, నిరోధక శక్తి కొత్త శిఖరాలకు చేరుకుంటాయి. సముద్ర తీర ప్రాంత రక్షణ మరింత పటిష్ఠం కానుంది.

# డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

**- అట్రాసిటీ కేసులో హైకోర్టు షరతులతో కూడిన ఆదేశం**



అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది.
కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

# జూన్ తొలి వారంలోనే రుతుపవనాల

**- ఈసారి నాలుగైదు రోజులు ఆలస్యం అయ్యే అవకాశం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నైరుతి రుతుపవనాలు ఈసారి జూన్ తొలి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. గతేడాది మే 28న రాష్ట్రంలోకి వచ్చిన రుతుపవనాలు ఈసారి నాలుగైదు రోజులు ఆలస్యంగా వచ్చే అవకాశముందని తెలిపింది. ఈ నెల 26న కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. సాధారణంగా కేరళలోకి వచ్చిన నాలుగు రోజుల నుంచి వారం వ్యవధిలో రాష్ట్రాన్ని చేరుతాయని అధికారులు చెబుతున్నారు. రుతుపవనాల కదలికలు, వేగాన్ని బట్టి ప్రవేశ తేదీల్లో మార్పులు ఉండొచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. గతేడాది మే 24నే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించాయి. అప్పటి అంచనాల ప్రకారం మే 27న వస్తాయని భావించినా.. మూడు రోజుల ముందుగానే రాష్ట్రాన్ని తాకాయి. ఆ తర్వాత నాలుగు రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరించాయి. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, నైరుతి బంగాళాఖాతంలోని విస్తార ప్రాంతాలు, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయి. రానున్న మూడు నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, ఆగ్నేయ బంగాళాఖాతం, తూర్పు బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. రుతుపవనాల ప్రవేశంతో దేశంలో వేసవి కాలం నుంచి వర్షాకాలానికి మార్పు ప్రారంభమైనట్టుగా భావిస్తారు. రుతుపవనాలు విస్తరించిన తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయి. వాతావరణం క్రమంగా చల్లబడుతుంది. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని చెప్పారు. మరో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందన్నారు. శనివారం నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. నల్లగొండలో అత్యల్పంగా 24.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం కూడా ఉండొచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీనపడి అల్పపీడనంగా మారిందని అధికారులు తెలిపారు. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడిందన్నారు. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి. ఆదివారం జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఒకట్రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



# మంచు మనోజ్, మౌనిక దంపతుల కొత్త ప్రయాణం

**- ''ఐక్య.. ధైర్య సేన సమితి'' పేరుతో కొత్త సంస్థకు శ్రీకారం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టాలీవుడ్ యంగ్ హీరో మంచు మనోజ్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సేవా కార్యక్రమాలు విస్తృతం చేసేలా కొత్తగా ట్రస్ట్ ప్రారంభించారు. ఈ విషయాన్ని ఆదివారం అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ట్రస్ట్ పేరు రివీల్ చేయడం సహా ఐదుగురి పిల్లలను అడాప్ట్ చేసుకోనున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ అనౌన్స్ చేశారు.

### - ఐక్య ట్రస్ట్

ఐక్య ధైర్య సేనా సమితి పేరుతో మంచు మనోజ్ ట్రస్ట్ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు. వారిని అభినందిస్తూ ఈ ట్రస్ట్‌కు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. దీని ద్వారా రక్తదానం, చిన్నారుల దత్తత ఇలా పలు సేవా కార్యక్రమాలు చేయనున్నారు. ఈ నెల 20న తన బర్త్ డే సందర్భంగా ట్రస్ట్ ప్రారంభించానని ఇది తన సతీమణి ఆలోచన అని వెల్లడించారు మనోజ్.

### - ఐదుగురి చిన్నారుల దత్తత

ఈ ట్రస్ట్ ద్వారా ఐదుగురు పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు మనోజ్. ఈ రోజు నుంచి వారి బాధ్యతలు తమవేనని చెప్పారు. 'ఒడుదుడుకులు ఎదురైనప్పుడు ఎవరు మన పక్కన ఉన్నారు? ఎవరు మానవత్వంతో ఉన్నారు? అనేది జీవితం గుర్తు చేస్తుంది. మానవత్వం, సేవా స్ఫూర్తి మాలో ఎప్పుడూ అంతర్భాగమే. అవసరంలో ఉన్న వారి కోసం మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. మాతో కలిసి నడిచేందుకు మరిన్ని హృదయాలను ఆహ్వానించాలనుకుంటున్నాం. దేవుడు మాకు ప్రసాదించిన దాన్ని సేవ ద్వారా నలుగురికీ పంచాలని అనుకుంటున్నాం. రక్త దానం, అత్యవసర సహాయం అవసరమైన చోట ఐక్య సంస్థ నిలబడుతుంది.

ఈ సంస్థ మాది మాత్రమే కాదు. మానవత్వం నమ్మే ప్రతీ ఒక్కరిదీ. తెలుగు రాష్ట్రాల్లో ఈ ట్రస్ట్ సేవలు కంటిన్యూ అవుతూనే ఉంటాయి.' అని తెలిపారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588